# వరంగల్ వార్త

వరంగల్ అర్బన్, రూరల్, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం 1, సెప్టెంబర్ , 2023 16 పేజీలు


## ఐటిఐ కళాశాలలో మెరుగైన విద్యాబోధన అందించాలి



16లో.. జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా




# వరంగల్ కార్పొరేషన్‌లో రాబంధువులు

2లో..

**నానాటికీ పెరుగుతున్న ప్రైవేట్ పెత్తనం**

**52 మంది కార్మికుల పొట్ట కొట్టిన పాపం ఎవరిది?**

**చెత్త ట్రాక్టర్ల సాక్షిగా డిజిల్ గోల్‌మాల్**

**రాత్రికి రాత్రే మారుతున్న ఇంటి నెంబర్లు**

**జీ హుజూర్ అంటున్న అధికారులు**

**మసక భారుతున్న మహానగర కీర్తి**

**ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్ :** చెత్త ట్రాక్టర్ల సాక్షిగా సాగిన డీజిల్ కుంభకోణం చరిత్ర ఇంకా చెరిగిపోనేలేదు. అవుట్ సోర్సింగ్ ఉద్యోగాల పేరుతో రూ.కోటికి పైగా పాగొట్టుకొని వీధినపడ్డ కార్మికుల ఆకలి కేకలు ఇంకా ఆగనేలేదు. ఏసిబి దాడులు.. వరుస సస్పెన్షన్‌ల కలకలం ఇంకా చల్లారనేలేదు. ఇంతలో ఇళ్ళ నెంబర్ల మార్పు పేరుతో మరో అక్రమం వెలుగులోకి రావటంతో గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ మరోమారు అభాసుపాలైంది. కొందరు ప్రైవేట్ వ్యక్తుల పెత్తనం నడుమ ఇప్పటికే కకావికలమైపోతున్న కార్పొరేషన్ తాజా అక్రమాల నేపథ్యంలో మరోసారి వార్తల్లోకి ఎక్కింది. ఓ ప్రజాప్రతినిధి కుటుంబ సభ్యుల పెత్తనానికి మరో కాంట్రాక్టర్ తోడు కావడంతో ప్రజలకు సేవలందించాల్సిన ప్రభుత్వ కార్యాలయం కాస్తా ప్రైవేట్ కార్యాలయంగా మారిపోయిందన్న ఆరోపణలు సర్వత్రా వినిపిస్తున్నాయి.

హైదరాబాద్ స్థాయిలో వరంగల్ నగరాన్ని తీర్చిదిద్దాలన్న ప్రభుత్వ సంకల్పం ఇప్పట్లో నెరవేరే సూచనలు కనిపించడం లేదు. రాష్ట్ర రెండవ రాజధాని కేంద్రంగా విలసిల్లాల్సిన ఓరుగల్లు కొందరు వ్యక్తుల పుణ్యమాని ప్రగతిలో మూడడుగులు... అక్రమాల్లో ఆరడుగులు అన్న చందంగా మారింది. గతం నుండి వరంగల్ కార్పొరేషన్ అక్రమాలలో ముందు వరుసలోనే ఉంటున్నప్పటికీ నూతన పాలకవర్గం ఎన్నికల తర్వాత పాలన గాడిన పడుతుందని అందరూ భావించారు. అయితే పాలకవర్గం కన్నా వారి బంధువర్గం ప్రమేయం పెరిగిపోయిందన్న ఆరోపణల నుండి బయట పడలేకపోతోంది. ప్రధానంగా పాలకవర్గంలోని సంబంధం లేని ముగ్గురు వ్యక్తుల ప్రమేయం నానాటికీ పెరిగిపోతుంటంతో అక్రమాలు కూడా అదే స్థాయిలో చోటుచేసుకుంటున్నాయి. ఇద్దరు సోదరులకు మరో కాంట్రాక్టర్ తోడవడంతో కార్పొరేషన్‌లో వారు ఆడిందే ఆటగా మారిందన్న విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి.

## దుర్గంధానికి చిరునామా నల్లబెల్లి రోడ్డు డివైడర్లు



16లో..

**దుర్వాసనతో ఇబ్బంది పడుతున్న స్థానికులు..**

**దోమలకు నిలయంగా మారిన వైనం**

నల్లబెల్లి, ఆగస్టు 31, ప్రభాతవార్త తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పట్టణాలు, మండల కేంద్రాలతో పాటు అన్ని గ్రామాలలో రవాణా సౌకర్యాన్ని మెరుగుపరిచేందుకు వేల కోట్ల రూపాయలు వెచ్చించి ప్రణాళిక బద్ధంగా రోడ్ల నిర్మాణం చేపడితే కొంత మంది నిర్లక్ష్యంతో మండల కేంద్రాలలోని

## షీ టీం క్యూఆర్ కోడ్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు



16లో..

**మీ రక్షణే పోలీసుల బాధ్యత**

**మహిళలకు రక్షణ కల్పించేందుకే షీ టీంలు**

**మహిళలు మౌనం వీడి ఫిర్యాదు చేయాలి**

**జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ గౌస్ ఆలం**

## రైతులు సమగ్ర వ్యవసాయ విధానాలు పాటించాలి

జిల్లా వ్యవసాయాధికారి విజయ భాస్కర్



16లో..

గణపురం, ఆగస్టు 31, ప్రభాతవార్త : రైతులు సమగ్ర వ్యవసాయ విధానాన్ని పాటించి అధిక విధులు పొందాలని జిల్లా వ్యవసాయాధికారి విజయ భాస్కర్ అన్నారు. వ్యవసాయ శాఖ, ఉద్యాన శాఖ, సేవా స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రైతుల పంట పొలాలను గురువారం సందర్శించారు.

## వరంగల్ కార్పొరేషన్‌లో రాబంధువులు

(మొదటి పేజీ తరువాయి..)

ప్రధానంగా ఇటీవల జరిగిన అవుట్ సోర్సింగ్ కార్మికుల నియామకంలో జరిగిన అక్రమాలు మహానగర చరిత్రను మసగబార్చినట్లయింది. వరంగల్ కార్పొరేషన్‌లో 452 మంది కార్మికులను మాత్రమే నియమించుకునే అవకాశం ఉండటం, సదరు వ్యక్తులు రంగంలోకి దిగి అదనంగా మరో 52 మందిని నియమించారు. అందుకు ప్రతిఫలంగా ఒక్కో కార్మికుని నుండి 2 లక్షల నుండి 3 లక్షల వరకు దండుకున్నారు. కాగా ప్రభుత్వానికి కార్మికుల లెక్క చూపకుండానే ఆరు నెలల పాటు కార్పొరేషన్ ద్వారా వారికి వేతనాలు కూడా చెల్లించారు. అయితే ఈ భాగోతం కాస్తా అప్పటి కమీషనర్ దృష్టికి రావటంతో అదనంగా నియమించుకున్న 52 మందిని తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో ఇటు డబ్బులు కోల్పోయి, అటు ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డ 52 కుటుంబాల పరిస్థితి ప్రస్తుతం దయనీయంగా మారింది. ఈ పాపానికి కారకులైన వారిపై మాత్రం ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. మరో వైపు గ్రేటరన వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 66 డివిజన్‌లు ఉండగా చెత్త సేకరణ, డంపింగ్‌లకు గాను 510 వాహనాలు వినియోగిస్తున్నారు. వీటిలో ప్రతి ట్రాక్టర్‌కు రోజుకు 36 లీటర్ల డీజిల్ ఇవ్వాల్సి ఉండగా మొత్తంగా ప్రతిరోజు 3500నుండి 4వేల లీటర్ల వరకు బిల్లులు చెల్లించాల్సి ఉంటుంది. కానీ కార్పొరేషన్‌లో చెత్త సేకరణకు వినియోగించే వాహనాలకు డీజిల్ బిల్లులకు ఇప్పటికీ పొంతన కుదరడం లేదు. చెత్త ట్రాక్టర్ల సాక్షిగా భారీగా డీజిల్ కుంభకోణం జరిగిందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నా నేటికీ ఆ లెక్కలను గోప్యంగానే ఉంచుతున్నారు. వీటితో పాటు సిబ్బంది చేతి వాటాలు, ఏసిబి దాడులు, సస్పెన్షన్‌లు సంబంధిత కార్యాలయంలో సహజంగా మారిపోయాయి. ఇవి చాలవన్నట్లుగా ప్రస్తుతం గృహ యజమానులకు తెలియకుండా ఇంటి నెంబర్లు కూడా రద్దు చేస్తుండటం ప్రస్తుతం తీవ్ర ఆందోళనకర అంశంగా మారింది. ప్రభుత్వ నిధులను పంచుకున్న ప్రబుద్ధుల మాట ఎలా ఉన్నా ఇలా కార్పొరేషన్ కార్యాలయం సాక్షిగా ప్రైవేట్ ఆస్తులకు రక్షణ లేకుండా పోవటం పాలకవర్గంతో సంబంధం లేదని వ్యక్తుల ప్రమేయం నానాటికీ పెరిగిపోతుండటం యవత్ వరంగల్ మహానగర ప్రజానీకానికి కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది. రాజకీయ ఒత్తిళ్ళకు తలొగ్గకుండా అధికారులు ఈ అక్రమాలపై కొరఢా ఝులిపిస్తే తప్ప గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ గాడిన పడే అవకాశాలు ఏ మాత్రమూ కనిపించడం లేదు.

## రాఖీ కట్టీన పారిశుద్ధ కార్మికులు



**వరంగల్ ఆగష్టు 31 ప్రభాతవార్త:** ఆడపడుచులు ప్రేమాభిమానాలతో జరుపుకునే పండగ రక్షా బంధన్ అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు చిలువేరు రవీందర్ అన్నారు. రాఖీ పౌర్ణమి సందర్బంగా గురువారం వరంగల్ తూర్పు నియోజకవర్గం టిడిపి రాష్ట్ర మాజీ కార్యదర్శి చిలువేరు రవీందర్ కు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పారిశుద్ద మహిళ కార్మికులు రాఖీ కట్టి పండుగ నిర్వహించు కున్నారు. ఈ సందర్భంగా రాఖీ కట్టిన మహిళలకు పెద్దన్న స్థానంలో ఉండి కాపాడుతానని పండగ పురష్కరించు కుని కానుకతో సత్కరించారు. పారిశద్ధ కార్మికులకు వారి అభిమానానికి సదా కృతజ్ఞడను అని తెలిపారు.

## ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన వాగ్దేవి కళాశాల బస్సు

### అక్కడికక్కడే మృతి చెందిన ద్విచక్ర వాహనదారుడు

### బస్ డ్రైవర్ నిర్లక్ష్యమే అంటున్న స్థానికులు





**వరంగల్ క్రైం ఆగష్టు 31 ప్రభాతవార్త:** ఖిలా వరంగల్ మండలం తిమ్మాపూర్ క్రాస్ వద్ద వాగ్దేవి కళాశాల బస్సు చేసిన రోడ్డు ప్రమాదంలో గుంజ నర్సయ్య అనే వ్యక్తి మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. ఘటన స్థలానికి స్థానిక పోలీసులు చేరుకుని ప్రమాదానికి గల కారణాలను సేకరించి బైక్ ను ఢీ కొన్న వాగ్దేవి ఇంజినీరింగ్ కాలేజ్ బస్సును అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. స్థానిక ఇన్స్పెక్టర్ వి.క్రాంతి కుమార్ తెలిపిన వివరాల ప్రకారం వరంగల్ నుండీ ఖమ్మం పై బైక్ పై వెళ్తున్న వ్యక్తి గుంజ నర్సయ్య అనే వ్యక్తిని పున్నేల్ క్రాస్ వద్ద వాగ్దేవి కళాశాల బస్సు ఢీకొట్టింది. ద్విచక్ర వాహనాదరుడు అక్కడికక్కడే మృతి చెందగా బస్సు డ్రైవర్ లక్ష్మణ చారి పరారీలో ఉన్నడని తెలిపారు. మృత దేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం వరంగల్ ప్రభుత్వం హాస్పత్రికి తరలించి వారి సంభందికులకు సమాచారం ఇచ్చామని అన్నారు. కేసు నమోదు చేసి ఆక్సిడెంట్ కు సంబంధించిన వివరాలు సేకరిస్తున్నామని దర్యాప్తు అనంతరం పూర్తి వివరాలు వెల్లడిస్తామని అన్నారు.

## భద్రాద్రి రామయ్య సేవలో రంపచోడవరం సబ్ కలెక్టర్

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని గురువారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభంబన్‌స్వాల్ ఐఏఎస్ దర్శించుకున్నారు. వీరికి దేవస్థాన అధికారులు దేవస్థాన మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. ముందుగా అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించి అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు భద్రాచల శ్రీసీతారామచంద్ర స్వామి వారి దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అనంతరం దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు. అధికారులు శ్రీస్వామి వారి ప్రసాదం, అక్షతలు వితరణ గావించారు.



## ఆత్మీయతకు మారుపేరు రాఖీ పండుగ




**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:** వరంగల్ మహానగరం ఓ సిటిలోని బిజెపి రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్‌రావు క్యాంపు కార్యాలయంలో రాఖీ పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ రాఖీ పౌర్ణమి సందర్భంగా కుల మతాలకు అతీతంగా ముస్లిం మైనార్టీ సంఘాలు, మహిళా సంఘాలు, మహిళలు పెద్ద ఎత్తున క్యాంపు కార్యాలయానికి వెళ్లి ఎర్రబెల్లి ప్రదీప్‌రావుకు ఆత్మీయంగా రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా ఆయన వారికి నూతన వస్త్రాలు బహూకరించి స్వీట్స్ తినిపించారు.

## ఛత్తీస్‌గఢ్‌లో కానిస్టేబుల్‌ని హత్యచేసిన మావోయిస్టులు

**చర్ల ప్రభాతవార్త:** ఛత్తీస్‌ఘఢ్ రాష్ట్రంలోని గంగులూరు పోలీస్ స్టేషన్ పరిధిలో దువాలిపరలోని టోయ్నార్‌లో అసిస్టెంట్ కానిస్టేబుల్ బుధ్రామ్ అవలంను గురువారం మావోయిస్టులు హత్య చేశారు. అసిస్టెంట్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న బుధ్రామ్ అవలం గత రెండు రోజుల క్రితం సెలవుపై తన స్వగ్రామమైన జంగ్లాకు వెళ్లాడు. ఈ క్రమంలో తిరిగి విధుల్లో జాయిన్ అయ్యేందుకు ఆగస్టు 30న తన మేనల్లుడుని వెంట తీసుకొని ద్విచక్ర వాహనంపై గంగులూరులోని దువాలిపరకు బయలు దేరారు. కొద్ది సేపటిలో అక్కడకు చేరుకుంటాము అనుకున్న క్రమంలో దువాలిపరలో కొందరు మావోయిస్టులు జవాన్‌ని అపహరించి కొంత దూరం తీసుకెళ్లి పదునైన ఆయుధంతో హత్య చేశారు. దీంతో విషయం తెలుసుకున్న భద్రతా బలగాలు సంఘటనా ప్రదేశానికి వెళ్లి మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం గంగులూరు సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు అరాతీస్తున్నారు.

## వెలకట్టలేని మధురబంధమే రక్షాబంధన్ : చీఫ్‌విప్

**ప్రభాతవార్త- హన్మకొండ:** వెలకట్టలేని బంధాలను, వదులుకోలేని బంధాలను గుర్తుచేసే మధుర బంధమే రక్షాబంధన్ అని ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. గురువారం రాఖీ పండుగ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు, సోదర సోదరీమణులకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా ప్రభుత్వ చీఫ్‌విప్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పండుగ వాతావరణం నెలకొంది. వినయ్‌భాస్కర్ తోబుట్టువుల, బీఆర్ఎస్ పార్టీ మహిళలు, మల్లికాంబ, మనోవికాస కేంద్రం, బాలసదనం చిన్నారులు చీఫ్‌విప్ వినయ్‌భాస్కర్‌కి రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. తనందరం చీఫ్‌విప్ మాట్లాడుతూ తోడబుట్టిన అన్నా చెల్లెల్లు అక్కా తమ్ముల్ల నడుమ అనురాగ బంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ బంధన్(రాఖీపౌర్ణమి) పండుగ సందర్భంగా నియోజకవర్గ ప్రజలందరికి శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబ బంధాలు, రక్తసంబంధాల్లోని ఔన్నత్యాన్ని మానవ సంబంధాల్లోని పరమార్థాన్ని రాఖీ పండుగ తెలియజేస్తుంది. భారతీయ సంస్కృతికి, జీవనతాత్వాకతకు రాఖీ పండుగ వేదికగా నిలుస్తుందని, రాఖీని రక్షాబందంగా భావించే ప్రత్యేక సంస్కృతి మనదన్నారు. అన్నా దమ్ముళ్లకు రాఖీలు కట్టడం ద్వారా తమకు రక్షణగా నిలువాలని అక్కాచెల్లెల్లు ఆకాంక్షిస్తున్నారు. మానవ సంబంధాలను, కుటుంబ అనుబంధాలను మరింత బలోపేతం చేసే దిశగా తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ కార్యాచరణ కొనసాగుతోంది. మానవీయ పాలనే లక్ష్యంగా అమలు చేస్తున్న పలు పథకాలు వృద్దులు తదితర రక్షణ అవసరమైన వర్గాలకు భరోసానందిస్తున్నాయన్నారు. సంపదను సృష్టించి సకల జనులకు పెంచుతూ కొనసాగుతున్న ప్రగతి ప్రస్థానం రాష్ట్ర ప్రజల నడుమ సహృద్భావ వాతావరణాన్ని పెంపొందిస్తూ, సహోదర భావాన్ని పెంచుతున్నది. అనేక పతకాలను అమలు చేస్తూ, మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం భరోసానందిస్తూ, పెద్దన్నలా రక్షణగా నిలిచిందని, ఫలితంగా నేడు తెలంగాణ రాష్ట్రంలోని మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ, విజయ ప్రస్థానాన్ని సాగిస్తూ, దేశానికే దిక్సూచిగా నిలిచారు. రాఖీ పండుగను ప్రజలంతా ప్రేమానురాగాలతో, ఆనందోత్సవాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు.

### విద్యుత్ భవన్‌లో....

నార్తన్ పవర్ డిస్ట్రీబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలగాణ లిమిటెడ్, విద్యుత్ భవన్‌లో సంస్థ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ అన్నమనేని గోపాల్‌రావుకు బ్రహ్మకుమారీస్ రాఖీని కట్టారు. సందర్భంగా వారు మాట్లాడుతూ అప్యాయత, అనురాగాల కలయికే రాఖీ పండుగ అని అన్నా చెల్లెళ్లు, అక్కాతమ్ముళ్లు తమ తోబుట్టువులు చల్లగా ఆయురారోగ్యాలతో జీవించాలని మనస్ఫూర్తిగా కట్టే బంధమే రాఖీ అని అన్నారు.






## సీఎం కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 31 :** రాష్ట్రం అన్నిరంగాల్లో అభివృద్ధిలో దూ సుకెళుతుందని, ముఖ్య మంత్రి కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష అని ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన గురువారం మణుగూరు మండలంలో సుమారు రూ.8కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న పలురకాల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి మాట్లాడారు. మణుగూరు మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి బాంబేకాలనీ వరకు రోడ్డు వైడినింగ్, డివైడర్లు, సెంట్రల్ లైటింగ్ కోసం ఎస్‌డీఎఫ్ నిధులు రూ.8కోట్లు మంజూరు వచ్చాయన్నారు. సీఎం కేసీఆర్ సహకారంతో పినపాక నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, ఎంపీపీ కారం విజయకుమారి, మండల, పట్టణ బీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు ముత్యంబాబు, అడపా అప్పారావు, బొలిశెట్టి నవీన్, వి.ప్రభాకర్‌రావు, కత్తిరాము, కీసర శ్రీనివాసరెడ్డి, వట్టం రాంబాబు, తాళ్లపల్లి యాదగిరిగౌడ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో లారీ దగ్ధం



**ఏటూరునాగారంరూరల్ ప్రభాతవార్త:**
ములుగుజిల్లా ఏటూరునాగారం మండలం రామన్నగూడెం నుండి పప్కాపురం పోయే రోడ్డు దగ్గర వున్న కరకట్ట రోడ్డులో లారీపై జేసిబిని తీసుకొని వెళ్తుండగా ప్రమాదవశాత్తు లేవన్ కేవి విద్యుత్ వైర్లు తగిలి షాక్‌తో మంటలు అంటుకున్నాయి లారీ టైర్లు అడుగు భాగం కాలిపోయాయి. ఏటూరునాగారం ఎస్ఐ గుర్రం కృష్ణప్రసాద్ సంఘటన స్థలానికి వచ్చి గ్రామస్తులతో బాకిట్లు బిందెలు తెప్పించి నీళ్ల చల్లించి మంటలను ఆర్పించి, జెసిబిని కిందకి దించారు. లారీ ఓనర్ శ్రీనివాస్ రెడ్డి వరంగల్‌కు చెందిన వ్యక్తి కాగా, జెసిబి ఓనర్ నరసింహారావు సికింద్రాబాద్‌కు చెందిన వ్యక్తి. లారీ డ్రైవర్ మరదకోల్ల వెంకటేశ్వర్లులు కరకట్ట పనులు, చేయడం కోసం జేసిబిని తెప్పించారు. వర్షాల కారణంగా పనులు చెయ్యడానికి వీలుపడలేదని, తిరిగి తీసుకెళ్లే క్రమంలో ఈ సంఘటన జరిగింది.

# పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారం

**కోదాడ టౌన్, ఆగస్టు 31 ప్రభాతవార్త**
హమాలీ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని సిఐటియు జిల్లా కోశాధికారి కోటగిరి వెంకటనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని హమాలీ అడ్డ వద్ద టౌన్ బజార్ కార్మికుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పెరుగుతున్న ధరలకనుగుణంగా హమాలీ కార్మికుల వేతన ఒప్పందం అగ్రిమెంట్ చేసుకున్నట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన డీజిల్, పెట్రోల్, నిత్యావసర సరుకులు, వంట గ్యాస్ ధరలతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వివిధ రంగాల్లో పనిచేస్తున్న హమాలీ కార్మికులకు వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేసి కార్మిక కుటుంబాలను ఆదుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలన్నారు. 50 ఏళ్ల దాటిన హమాలీ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ సౌకర్యం కల్పించాలని, అర్హులైన కార్మికులకు ఇండ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలన్నారు. కార్మికుల



సమస్యలు పరిష్కారం కావాలంటే పోరాటం ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని, సమస్యల పరిష్కారం కోసం కార్మికులు ఐక్య ఉద్యమాలు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో సిఐటియు పట్టణ కార్యదర్శి ముత్యాలు, ఆల్ హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు పొయిలపంగు కాటయ్య, కారి ్మకులు రాముడు, ధనమూర్తి, శ్రీనివాస్, చంద్రయ్య, లక్ష్మీనారాయణ, నాగరాజు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు

**బిల్యానాయక్**

**దేవరకొండ, 31ఆగష్టు, ప్రభాతవార్త:**



తోడబుట్టిన సోదర, సోదరీమణుల మధ్య అనురాగ బంధానికి ప్రతీకగా నిలిచే రక్షా బంధన్(రాఖీ) పండుగ సందర్భంగా గురు వారం దేవరకొండ నియోజకవర్గ ప్రజలందరికీ టిపిసిసి సభ్యులు, దేవరకొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కేతావత్ బిల్యానాయక్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబ బంధాలు, రక్త సంబంధాలలోని ఔన్నత్యాన్ని, మానవ సంబంధాలలోని పరమార్థాన్ని రాఖీ పండుగ తెలియజేస్తుందని బిల్యానాయక్ పేర్కొన్నారు. భారతీయ సంస్కృతి, జీవన తాత్వికతకు రాఖీ పండుగ వేదికగా నిలుస్తుందని బిల్యానాయక్ అన్నారు. రాఖీని రక్షబంధన్‌గా భావించే ప్రత్యేక సంస్కృతి మనదని తెలిపారు. అన్నా తమ్ముళ్లకు రాకీ కట్టడం ద్వారా తమకు రక్షణగా నిలవాలని అక్కాచెల్లెళ్ల ఆకాంక్షిస్తారని బిల్యానాయక్ పేర్కొన్నారు.

## ఎంపి కోమటిరెడ్డికి రాఖీ కట్టిన హర్షిణి చంద్రశేఖర్



**రామన్నపేట, ఆగస్టు 31 ప్రభాతవార్త**
అన్నాచెల్లెళ్ల బంధానికి ప్రతిరూపమైన రాఖీ పౌర్ణమి పండుగను పురస్కరించుకుని యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి, ఎంపిటిసి వనం హర్షిణి చంద్రశేఖర్ గురువారం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ స్టార్ క్యాంపెయినర్, భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డిని హైద్రాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి రాఖీ కట్టి మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. రానున్న ఎన్నికల్లో కా ంగ్రెస్ అధికారంలోకి రావాలని, కోమటిరెడ్డి భారీ మెజార్టీతో విజయం సాధించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు ఆమె పేర్కొనా ్నరు

## కోట్ల కాంతయ్య మృతి బాధాకరం

**ఎమ్మెల్యే రవీంద్రకుమార్**



**చందంపేట, 31ఆగష్టు, ప్రభాతవార్త:**
నేరేడుగొమ్ము మండల కేంద్రానికి చెందిన కోట్ల కాంతయ్య మృతి బాధాకరం అని దేవరకొండ శాసనసభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. గురువారం నేరేడుగొమ్ము గ్రామంలో కాంతయ్య మృతదేహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళు లర్పించారు అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించారు. కాంతయ్య ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. అయన వెంట జెడ్పీటిసి కేతావత్ బాలునాయక్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు లోకసాని తిరుపతయ్య, పిఏసిఎస్ చైర్మన్ ముక్కమల్ల బాలయ్య, ఆరేకంటి రాములు, పల్స వెంకటయ్య, వాడిత్య బాలు, కేతావత్ రవీందర్‌చ లవుద్య రమేష్, ముక్కమల్ల సాయన్న, వెంకటయ్య, తదితరులు ఉన్నారు.

## ఓటు నమోదు చేసుకోండి - తహసిల్దార్ కవిత

**గరిడేపల్లి ఆగస్టు 31 ప్రభాతవార్త**
కొత్తగా ఓటు నమోదు చేసుకునేందుకు సెప్టెంబర్ 2, 3తేదిలలో మండలంలో ప్రత్యేక ఓటు నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మండల తహసిల్దార్ కవిత గు రువారం విలేకరులకు తెలిపారు. ఈరెండు రోజులు మండలంలోని అన్ని పోలింగ్ స్టేషన్‌లలో సంబంధిత బిఎల్‌వోలు ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఓటరు జాబితాతో పాటు అందుబాటులో ఉంటారని తెలిపారు. 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు తమ ఓటును నమోదు కోసం స్థానిక పోలిం గ్ స్టేషన్ వద్ద బిఎల్‌వోలను కలిసి ఫారం 6 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఓటరు జాబితాలో తప్పులుంటే పరిశీలించి సవరణ చేసుకోవాలని తెలిపారు. ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## నేరాలు-దారుణాలు



## కాలేజీ ప్రహరీ కూలే!

**- సైడు కాల్వ పూడుకుపోయే!**



**పరకాల- ప్రభాతవార్త**
పరకాల పట్టణంలోని ప్రహారి గోడ కూలిపోయింది. ఆ గోడకు చెందిన ఇటుకలతో సైడు కాల్వ పుడుకుపోయింది. దాంతో గత అల్పపీడన ప్రభావంతో కురిసిన వర్షాలతో రోడ్డు మీద నుంచి వరద నీరు ప్రవహించి ఎదురుగా ఉన్న ఇండ్లలో వరద చేరింది. అయినా ఇప్పటి వరకు పరకాల పురపాలక సంఘం అక్కడ పారిశుదన్య చర్యలు చేపట్టక పోవడం పట్ల ఆ ప్రాంత వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాభోయే సెప్టెంబర్ నెలలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఇప్పటికే పరకాల బస్‌స్టేషన్ చౌరస్తా సెంటర్ నుంచి జయడిలాక్స్ రూట్‌లో సైడు కాల్వలు లేకపోవడంతో రోడ్డే డ్రైనేజీగా మారిపోయింది. ఇప్పటికైనా పురపాలకులు చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## జిల్లా బిజెపి కార్యాలయానికి తొలిసారిగా వచ్చిన రాజగోపాల్‌రెడ్డి

**నల్లగొండ అర్బన్, ఆగస్టు 31 ప్రభాతవార్త**
బిజెపిలో చేరిన తరువాత మొట్టమొదటిసారిగా జిల్లా కేంద్రంలోని బిజెపి కార్యాలయం లోకి మునుగోడు మాజీ ఎమ్మెల్యే, బిజెపి నాయకులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అడుగుపెట్టారు. తొలిసారిగా జిల్లా పార్టీ కార్యాలయానికి వచ్చిన రాజగోపాల్‌రెడ్డికి పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. గురువారం జిల్లా కార్యాలయంలో జరిగిన ఉమ్మడి జిల్లా 12 నియోజకవర్గాల అసెంబ్లీ స్థాయి కోర్ కమిటీ సమావేశాలు జరుగుతున్నాయి. ఈ సమావేశాల్లో పాల్గొనడానికి మొదటిసారి నల్లగొండ పార్టీ కార్యాలయానికి ఆయన విచ్చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి తరుణ్‌చుగ్, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శృతి, మాజీ మంత్రి విజయరామారావు, గోలి మధుసూదన్‌రెడ్డి, కంకణాల శ్రీధర్‌రెడ్డి, గార్లపాటి జితే ంద్రకుమార్, అసెంబ్లీ స్థాయి కోర్ కమిటీ సభ్యులు, నియోజకవర్గ స్థాయి భాద్యులు, మండల అధ్యక్షులు పాల్గొన్నారు.

## ఘనంగా రక్షా బంధన వేడుకలు

**సంస్థాన్‌నారాయణపురం, ఆగస్టు 31 ప్రభాతవార్త**
సంస్థాన్‌నారాయణపురం మండలంలో గురువారం రక్షా బంధన వేడుకలను కన్నుల పండుగగా నిర్వహించారు. మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి నారాయణపురం జెడ్పీటిసి వీరమల్ల భానుమతి వెంకటేశంగౌడ్ ఆధ్వర్యంలో మహిళా ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు తరలి వెళ్లి రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. వేడుకల్లో సింగిల్‌విండో చైర్మన్ జక్కిడి జంగారెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, ఉషా, విజయలక్ష్మీ, పద్మ, లింగమ్మ తదితరులున్నారు.

## బాలు నాయక్‌కు రాఖీ కట్టిన మైనంపల్లి ఎంపిటిసి

**దేవరకొండ, 31ఆగష్టు, ప్రభాతవార్త:**
రాఖీ పండుగ సందర్భంగా టిపిసిసి ప్రధాన కార్యదర్శి , దేవరకొండ మాజి ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్‌కు దేవరకొండ మండలంలోని మైనంపల్లి గ్రామానికి చెందిన ఎంపిటిసి కొర్ర గౌతమి రాంసింగ్ నాయక్ గురువారం రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొర్ర రాంసింగ్ నాయక్, బాబురామ్, మకట్‌లాల్, తదితరులు ఉన్నారు.

# కోటగుళ్లు గోశాల గోమాతలకు దానబస్తాల వితరణ



**గణపురం, ఆగష్టు 31, ప్రభాతవార్త**

కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవానీ సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ల గోశాల గోమాతలకు స్టేషన్ ఘన్‌పూర్ ఇప్పగూడెం గ్రామానికి చెందిన కీ.శే సట్ల శ్రీనివాస్ గౌడ్ జ్ఞాపకార్థం ఆయన సతీమణీ సట్ల సుజాత, నల్లబెల్లి మండలం ముంచింపుల గ్రామానికి చెందిన మాదాసి వాసవి శేఖర్ గౌడ్ దంపతులు గురువారం దాన బస్తాలను అందజేశారు. వారికి అర్చకులు నరేష్ తీర్థప్రసాదాలను ఆశీర్వచనాలను అందజేశారు. గోశాలకు దానబస్తాలు అందజేసిన సుజాత, వాసవి శేఖర్ గౌడ్ దంపతులకు కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.




## గొంతమ్మ గుట్టను పర్యాటక కేంద్రంగా ఏర్పాటు చేయాలి

**-కలెక్టర్‌ను విన్నవించిన ప్రజాప్రతినిధులు**



**కాటారం, ఆగష్టు 31, ప్రభాతవార్త**

కాటారం మండలంలోని ప్రతాపగిరి, గొంతమ్మ గుట్టలను పర్యాటక కేంద్రంగా ఏర్పాటు చేయాలని ఎంపిపి పంతకాని సమ్మయ్య, చిదినేపల్లి, కాటారం ఎంపిటీసీ మహేష్ రవీందర్ రావు, జాడీ మహేశ్వరి-రమేష్, కో-ఆప్షన్ మెంబర్ అజీజ్ జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రాకు వినతి పత్రాన్ని అందజేశారు. కాకతీయుల శిల్పసంపద గుట్టపై శ్రీలక్ష్మీ కృష్ణ కళ్యాణ ఆదివాసీ జాతర నేపథ్యంలో గుట్టను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని వారు కోరారు. నాలుగు రాష్ట్రాల నుంచి వేలాదిగా తరలి వచ్చే ఆదివాసీ జాతరలో భక్తులకు కనీస వసతులైన త్రాగునీరు, విద్యుత్ దీపాలు, రహదారి సౌకర్యం కల్పించాలని కోరారు. ఈమేరకు జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## శునకానికీ రాఖీ కట్టిన యువతి..

**-కాటారంలో వింత సంఘటన**

**కాటారం, ఆగష్టు 31, ప్రభాతవార్త**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలకేంద్రంలో ఓ యువతీ శునకానికి రాఖీ కట్టిన వింత సంఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెలితే..మండలకేంద్రమైన గారెపల్లికి చెందిన పడకంటి అంజలి-ప్రకాష్‌లకు చెందిన పెంపుడు కుక్క బైరవను ఆకుటుంబం ఎంతో అల్లారు ముద్దుగా పెంచుకుంటున్నారు. ఈనేపథ్యంలో గురువారం అందరూ రాఖీ పండుగ వేడుకలను సంబరంగా నిర్వహించుకుంటుండగా తమ కుటుంబంలో ఒకరుగా బావించిన శునకం బైరవకు అంజలి-ప్రకాష్‌ల కూతురు సంతోషి రాఖీ కట్టి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు. గత ఎనిమిది సంవత్సరాలుగా ఎంతో అల్లారుముద్దుగా పెంచుకుంటున్న శునకానికి ప్రతి సంవత్సరం రాఖీ కట్టి తమ ప్రేమను చాటుతున్నారు.

## షార్ట్ సర్క్యూట్‌తో గడ్డివాము దగ్ధం



**కాటారం, ఆగష్టు 31, ప్రభాతవార్త**

మండలంలోని ధర్మసాగర్ గ్రామ పంచాయతీకి చెందిన కోరబోయిన లచ్చయ్యకు చెందిన రెండిండ్ల మధ్యలో గల గడ్డివాము గురువారం మధ్యాహ్నం సమయంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ప్రమాదం సంభవించింది. గ్రామస్థులు, సర్పంచ్ మాదరి అనూష, ఫీల్డ్ అసిస్టెంట్ కోడూరి మధు కలిసి ఫైర్‌స్టేషన్‌కు ఫోన్ చేయడంతో ఫైర్ సిబ్బంది చేరుకొని మంటలను ఆర్పివేశారు. నష్టపోయిన బాధితులనికి నష్టపరిహారం ఇప్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## దళితుల భూముల్లో అక్రమ కట్టడాలను అరికట్టాలి

**-ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షుడు మంతెన చిరంజీవి డిమాండ్**

**కాటారం, ఆగష్టు 31, ప్రభాతవార్త**



కాటారం మండలంలోని రేగులగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని గంగారం ఎక్స్‌రోడ్డుపై ప్రభుత్వం దళితులకు పంపిణీ చేసిన భూములను బలవంతంగా లాక్కుని చేపడుతున్న అక్రమ కట్టడాలను నిలిపి వేయాలని ఎమ్మార్పిఎస్ కాటారం మండల అధ్యక్షుడు మంతెన చిరంజీవి మాదిగ డిమాండ్ చేశారు. గంగారం ఎక్స్ రోడ్డు వద్ద గల సర్వే నంబర్లు 181/3, 176, 132లో గతంలో ప్రభుత్వం దళితుల కోసం భూమిని కేటాయించగా సదరు భూములను అగ్రవర్ణ భూస్వాములు లాక్కుని అక్రమ కట్టడాలు చేపడుతున్నట్లు ఆరోపించారు. సంబంధిత అధికారులు, అగ్రవర్ణ భూస్వాముల పరస్పర సహకారంతోనే అసైండ్ భూముల్లో దర్జాగా కట్టడాలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. అక్రమ కట్టడాలను నిలిపివేసి దళితులకు భూములు అప్పగించాలని లేని పక్షంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపడుతామని హెచ్చరించారు.

## మార్కెట్ కమిటీ డైరెక్టర్‌కు సన్మానం



**మొగుళ్లపల్లి, ఆగష్టు 31, ప్రభాతవార్త**

చిట్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా ఎన్నికైన మండలంలోని పిడిసిల్ల గ్రామానికి చెందిన బొద్దిరెడ్డి ఆదిరెడ్డిని గురువారం సర్పంచ్ నైనకంటి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడారు. వ్యవసాయ మార్కెట్ కమిటీలో డైరెక్టర్‌గా చోటు కల్పించిన ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ మాథం రాజయ్య, బొద్దిరెడ్డి జయపాల్, కట్కూరి ఐలయ్య, మాదం సురేష్, మాదం జయపాల్, నాయినకంటి రాంరెడ్డి, చారి, సాంభరెడ్డి తదితరులు ఉన్నారు.

## మండలంలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు



**గణపురం, ఆగష్టు 31, ప్రభాతవార్త**

గణపురం మండలంలో రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. శాస్త్ర ప్రకారం ఉదయం ఎనిమిది గంటలకు ముందు రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించాలని వేదపండితులు తెలుపడంతో ఆడపడుచులంతా తెల్లవారుజామున తమ రక్తసంబంధీకుల ఇండ్లకు చేరుకొని తమ తోడబుట్టిన అన్నదమ్ములకు రాఖీలు కట్టి శుభాకంక్షలు తెలిపారు. రాఖీ పండుగ కావడంతో ఊరువాడలు మొత్తం పండుగ వాతావరణం ఏర్పడింది. రోడ్డుపై రాఖీ దుకాణ సముదాయాలు, స్వీట్ హౌస్‌లు కిటకిటలాడాయి.

## గిరిజన సంక్షేమ బాలికల గురుకుల కళాశాల నందు ఘనంగా రాఖీ పౌర్ణమి

**ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త:**

మండలంలోని ఏటూరునాగారం గ్రామంలో పరిధిలో వనవాసీ కళ్యాణ పరిషత్ ఆధ్వర్యంలో టిటిడబ్ల్యూఆర్‌జెసి ఏటూరునాగారం తెలంగాణ గిరిజన సంక్షేమ బాలికల గురుకుల కళాశాల ఏటూరునాగారం నందు రాఖీ పౌర్ణమి సందర్భంగా మానవ సంబంధాలు సంస్కృతీ సాంప్రదాయాలు ఆచారాలు కాపాడుకోవడం కోసం రక్షా బంధన్ ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఒకరికొకరు నీవు నాకు రక్ష, నేను రక్ష, మనందరం ఈ ధర్మానికి, దేశానికి రక్ష అనే నినాదంతో రక్షా బంధన్ ఉత్సవంలో విద్యార్థులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రఖండ ప్రముఖ్ చౌలం సాయిబాబు, వైస్ ప్రిన్సిపాల్ బిజాంభీ, కెమిస్ట్రీ లెక్చరర్ కురందుల



రఘుపతి, అధ్యాపకుల బృందం పాల్గొన్నారు. అలాగే గురుకులం డిగ్రీ బాలికల కళాశాలలో కూడా ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో చేయడం జరిగింది. తల్లాగడ్డ బాలికల ఎస్‌టి హాస్టల్‌లో చెయ్యడం జరిగింది. ఎస్‌టి బాయ్స్ హాస్టల్‌లో, బాయ్స్ చెన్నబోయినపల్లి హాస్టల్‌లో వివిధ గ్రామాలో రక్షా బంధన్ కార్యక్రామలు ఘనంగా జరుపుకోవడం జరిగింది.

# రక్షాబంధన్ వేడుకలు సోదరభావానికి ప్రతీకగా నిలుస్తాయి: రావు పద్మ



**ప్రభాతవార్త- హన్మకొండ:**
రక్షాబంధన్ వేడుకలు సోదరబావానికి ప్రతిగా నిలుస్తాయని, తమ సోదరుల రక్షణ కోసం రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలియజేయడం అనవాయితీగా వస్తుందని, నీవు నాకు రక్ష నేను నీకు రక్ష మనం ఇద్దరం దేశానికి ధర్మానికి రక్ష అంటూ ఈ యొక్క రక్షాబంధన్ వేడుకలు నిర్వహిస్తున్నట్లు బిజెపి హనుమకొండ జిల్లా అద్యక్షులు రావుపద్మ అన్నారు. గురువారం హనుమకొండ చౌరస్తాలో బిజెపి హనుమకొండ జిల్లా మహిళ మోర్చా ఆధ్వర్యంలో రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి హను మకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా రావు పద్మ, మహిళా మోర్చా నాయకులు కార్యకర్తలు వీధు లలో ఉన్న ట్రాఫిక్ పోలీసులకు, ఆటో డ్రైవర్లకు, రోజువారి కూలీలకు, వీది వ్యాపారులకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. తమ సోదరులు రక్షణ కోసం రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలియజేయడం ఆనవాయితీగా వస్తుందన్నారు. అన్నా చెల్లెళ్లు అక్కాతమ్ముళ్ల ఆప్యాయత ప్రేమానురాగాలకు ప్రతీకగా నిలిచే రాఖీ పండుగ వేడుకలను ఈ విధంగా నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. రాఖీ అంటే రక్షణ బంధం అని ఒక్కరి క్షేమాన్ని మరొకరు కోరుకుంటూ కుటుంబ బంధాలను మరింత బలపరుచుకుంటూ రక్షాబంధన్ వేడుకలు నిర్వహించుకుంటామని రావు పద్మ అన్నారు. అదేవిధంగా రాఖీ యొక్క గమ్య స్థానాలకు చేరవేసేందుకు కాజిపేట రైల్వేస్టేషన్, హనుమకొండ బస్టాండ్, పెట్రోల్ బంద్ వద్ద ఉచిత ఆటోలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కొండి జితేందర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి తోపుచెర్ల అర్చన మధుసూదన్, అధికార ప్రతినిధి గంట దేవేందర్‌రెడ్డి, 8వ డివిజన్ అధ్యక్షులు గోనెల అనురాధ, మహిళా మోర్చా నాయకులు పద్మ, తులసి, శ్రీదేవి, మంజుల, మాధవి, సులోచన విజయ, ధనలక్ష్మి, నదియా, అనిత తదితరులు పాల్గొన్నారు.

### రాఖీ వేడుకల్లో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి..

రాఖీ పౌర్ణమి సందర్భంగా బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల రాకేష్‌రెడ్డి ఎన్జీవోస్ కాలనీలో తన క్యాంపు కార్యాలయంలో రాఖీ ఉత్సవం ఘనంగా నిర్వహించారు. హన్మకొండ లోని తెట్టెకుంట, నాగేంద్రనగర్, వైఎస్సార్ కాలనీ, కాజిపేట, దర్గా, సోమిడి, కాకతీయ కాలనీ, నిట్ తండా తదితర ప్రాంతాల్లోని మహిళలు రాకేష్‌రెడ్డికి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా రాకేష్‌రెడ్డి చీరలతో గౌరవించి ఆడపడుచుల నుండి ఆశీర్వచనాలు స్వీకరించారు.





## గ్యాస్ సిలిండర్ ధరను తగ్గించాలి

**ప్రభాతవార్త-హన్మకొండ:**
కేంద్ర ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ ధరను తగ్గించే విధంగానే రాష్ట్ర ప్రభుత్వం కూడా గ్యాస్ సిలిండర్ ధరను తగ్గించాలని ప్రజావేదిక రాష్ట్ర డాక్టర్ తిరునహరి శేషు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సుభేదారిలో జరిగిన సమావేశంలో పాల్గొన్న డా.శేషు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ ధర 200 రూపాయలు తగ్గించిన విధంగానే ప్రజలపై ధరల భారం తగ్గించడానికి రాష్ట్ర ప్రభుత్వం కూడా 300 రూపాయల మేరకు సిలిండర్ ధరను తగ్గించాలని అభిప్రాయబడినారు. పాండిచ్చేరి ప్రభుత్వం కూడా గ్యాస్ సిలిండెర్‌పై 300 రూపాయలు తగ్గించడానికి నిర్ణయం తీసుకున్నారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉన్న రాష్ట్రాలల్లో కూడా గ్యాస్ సిలిండర్‌ని 500 రూపాయలకే ఇస్తామని హామిని ఇస్తున్న నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా గ్యాస్ సిలిండర్ ధరలను తగ్గించి ప్రజలకు ఉపశమనం కలిగించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజావేదిక నాయకులు రమేష్, నరేందర్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# వెళ్లివెరిసిన రాఖీ పౌర్ణమి అన్నా చెల్లెళ్ల బంధం

**పరకాల, ఆగస్టు 31, ప్రభాతవార్త**
భారతీయ సంస్కృతి, సంప్రదాయానికి ప్రతిరూపంగా భావించే రక్షాబంధన్ వేడుకను గురువారం పరకాల డివిజన్ వ్యాప్తంగా ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఆడపడుచులు పట్టింటికి చేరుకొని తమ సోదరులు ప్రేమతో కలకాలం సంతోషంగా జీవించాని ఆకాంక్షిస్తూ రాఖీలు కట్టి దీవించారు. దీనికి ప్రతిగా సోద రులు నూతన వస్త్రాలు, బహుమతులను కాను కగా అందజేశారు. అనంతరం కుటుంబ సభ్యు లంతా సమీప ఆలయాలకు తరలివెళ్లి ప్రత్యేక పూజలు జరిపారు. పట్టణంలోని కుంకు మేశ్వరాలయం, సాయిబాబా ఆలయం, భక్తులతో కిటకిటలాడాయి. చిన్నా పెద్ద అనే తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరు ఆనందోత్సవాల నడుమ రాఖీ పౌర్ణమి వేడుకలో పాల్గొన్నారు. ప్రతి ఒక్కరి ముంజేతులకు వివిధ రంగుల్లో, ఆకర్షణీయమైన రూపాల్లో కళకళలాడుతూ రాఖీలు దర్శనమిచ్చాయి. నూతన వస్త్రాలను ధరించి, ప్రత్యేక పూజలు చేసి సోదరీమణులు తమ సోదరులకు రాఖీలు కట్టడం ఆనవాయితీగా వస్తోంది. చెడుపై విజయాలను సాధిస్తూ, ఎల్లవేళలా నాకు రక్షగా ఉండాలని సోదరీమణులు ఆకాంక్షించగా, సోదరులు ఆ హామిని నిలబెడ్తామని ఆశీర్వదిస్తూ కానుకలను సమర్పించుకున్నారు. ప్రతి ఇంట్లోనూ రక్షాబంధన్ వేడుకల సందడే కనిపించింది. భారతదేశం భిన్నత్వంలో ఏకత్వం సాధించిందన్న నానుడికి ఈ వేడుక ప్రత్యక్ష నిదర్శనంగా నిలుస్తోందని వక్తలు అభిప్రాయపడ్డారు. మొదటి నుండి రాఖీపౌర్ణమిని ఈ ప్రాంతంలో ఘనంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది.



స్వచ్చంద సంస్థలు పట్టణంలో బస్టాండ్ తదితర ప్రాంతాల్లో మహిళా సభ్యులు ప్రయణికులకు రక్షాబంధనాలు కట్టారు. ఇక పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో రెండు మూడు రోజుల నుండే రక్షాబంధన్ కార్యక్రమాలను కొనసాగిస్తూ విద్యార్థులచే ఒకరికొకరు రక్షాబంధనాలు ధరింపచేసి వారి మధ్య సోదరభావాన్ని పెంపొందించారు.

## 21వ శతాబ్ధంలో జీవనైపుణ్యాలే కీలకం





**ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 31 ప్రభాతవార్త :**
21వ శతాబ్ధంలో జీవనైపుణ్యాలే కీలకం అని వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ నవనిర్మాణ్ కోచ్ డాక్టర్ వల్లాల పృథ్వీరాజ్ అన్నారు. వాసవిక్లబ్ వరంగల్ ఆధ్వర్యంలో వరంగల్‌లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో గురువారం ఉదయం నిర్వహించిన "యు ఆర్ టాప్పర్" శిక్షణ కార్యక్రమంలో పాల్గొని విద్యార్తులకు వివిధ జీవ నైపుణ్య అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు డొమైన్ విజ్ఞానంతోఆటు సాఫ్ట్ స్కిల్స్‌పై ప్రాధాన్యత పెంచుకోవాలని అన్నారు. మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా విద్యార్థులలో మార్పులు రావాలని అన్నారు. సాంకేతిక అభివృద్ధి మానవాళి మనుగడతోపాటు నాణ్యమైన జీవన విధానంకు తోడ్పడాలి అన్నారు. మానవీయ విలువలే ప్రధాన భూమిక వహించాలి అన్నారు. విద్యార్థులు తమ విలువైన సమయాన్ని అంతర్జాలంలో గడపటం కంటే క్షేత్రస్థాయిలో ప్రజలతో గడపాలని, సమాజమే కొన్ని నైపుణ్యాలను నేర్పుతుందన్నారు. సోషల్ మీడియాకు బానిక కావద్దని, డ్రగ్స్‌కు దూరంగా ఉండి లక్ష్యాన్ని సాధించే దిశగా అడుగులు వేయాలని అన్నారు. ఈసందర్భంగా విద్యార్తులకు నోట్‌బుక్స్ అందచేశారు. అనంతరం కళాశాల, వాసవి క్లబ్ వరంగల్ వారు నవనిర్మాణ్ కోచ్ డాక్టర్ వల్లాల పృథ్వీరాజ్‌ను శాలువా, జ్ఞాపిక, బోకేతో సన్మానించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ బి.ప్రభాకర్, వాసవి క్లబ్ వరంగల్ అధ్యక్షులు ఆచార్య గుంటూరు వెంకటనారాయణ, వేనిశెట్టి ఉమామహేశ్వర్, గన్ను సంపత్‌కుమార్, డాక్టర్ గన్ను నటరాజ్‌శేఖర్, బోధన బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఈనెల 8నుంచి ఎంబీఏ నాల్గవ సెమిస్టర్ పరీక్షలు

**ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 31 ప్రభాతవార్త :**
కేయూ పరిధిలో ఎంబీఏ నాల్గవ సెమిస్టర్ పరీక్షలు సెప్టెంబరు 8వ తేదీనుంచి ప్రారంభమవుతాయని పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి తెలిపారు. ఈ పరీక్షలు సెప్టెంబరు 8, 11, 13, 15, 19, 21, 23తేదీలలో జరుగుతాయని మిగతా వివరాలను కేయూ వెబ్‌సైట్‌లో చూడాలని అదనపు పరీక్షల నియంత్రణ అధికారిణి డాక్టర్ సిహెచ్.రాధిక తెలిపారు.

## కేయూ దూరవిద్య డిగ్రీ పరీక్షలలో తొమ్మిదిమంది డిబార్

**ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 31 ప్రభాతవార్త :**
కాకతీయ యూనివర్శిటీ పరిధిలో జరుగుతున్న దూరవిద్య డిగ్రీ రెండవ సంవత్సరం వార్షిక పరీక్షలలో తొమ్మిదిమంది విద్యార్థులను డిబార్ చేసినట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి తెలిపారు. ఈ పరీక్షలలో ఆదిలాబాద్ పభుత్వ డిగ్రీ కాలేజీ పరీక్షాకేంద్రం నుంచి తొమ్మిదిమందిని డిబార్ చేసినట్లు అదనపు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఎ.నరేందర్ తెలిపారు. వీరిపై నిబంధనల ప్రకారం చర్యలు ఉంటాయని వారు తెలిపారు.

## ఆయన సేవలు అభినందనీయం

**-బిల్ కలెక్టర్ పదవి విరమణలో రజాక్**

**పరకాల, ఆగస్టు 31, ప్రభాతవార్త**
పరకాల పురపాలక సంఘంలో బిల్ కలెక్టర్‌గా పనిచేసిన పొలసాని సంపత్‌రావు సేవలు అభినందనీయమని పరకాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహ్మద్ రజాక్ అన్నారు. గురువారం సంపత్‌రావు వీడుకోలు సమావేశంలో ఆయన శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం మాట్లాడుతూ వృత్తి నిబద్ధతకు మారుపేరు సంపత్‌రావు అని ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరని అన్నారు. 21 ఏళ్లుగా ఎన్నో సేవలు అందించారన్నారు. ఈ రామ్మూర్తి వీరేశం నిరంజన్‌రెడ్డి సదయ్య సురేష్ కమలాకర్ అశోక్ సాదు సర్వేశం అల్లం సాంబయ్య రఘు తదితరులు పాల్గొన్నారు.



## ఈనెల 8నుంచి లా మూడు, ఐదుసంవత్సరాల సెమిస్టర్ పరీక్షలు

**ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 31 ప్రభాతవార్త :**
కేయూ పరిధిలో లా మూడు, ఐదు సంవత్సరాల సెమిస్టర్ పరీక్షలు సెప్టెంబరు 8నుంచి ప్రారంభమవుతాయని పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి తెలిపారు. 3వైడీసీ రెండవ సెమిస్టర్ పరీక్షలు సెప్టెంబరు 12,15,20,22,25తేదీలలో, నాల్గవ సెమిస్టర్ పరీక్షలు 11,14,19,21,23తేదీలలో, ఆరవ సెమిస్టర్ పరీక్షలు 8, 13, 16తేదీలో జరుగుతాయని తెలిపారు. అదేవిధంగా 5 వైడీసీ రెండవ సెమిస్టర్ పరీక్షలు 8, 12, 14తేదీలలో, నాల్గవ సెమిస్టర్ పరీక్షలు 11, 13, 15,19తేదీలలో, ఆరవ సెమిస్టర్ పరీక్షలు 12, 15, 20, 22, 25తేదీలలో, ఎనిమిదవ సెమిస్టర్ పరీక్షలు సెప్టెంబర్ 11, 14, 19, 21, 23తేదీలలో, పదవ సెమిస్టర్ పరీక్షలు 8, 13,16తేదీలలో జరుగుతాయని తెలిపారు. మిగతా వివరాలకు కేయూ వెబ్‌సైట్‌లో చూడగలరని అదనపు పరీక్షల నియంత్రణ అధికారిని డాక్టర్ సిహెచ్.రాధిక తెలిపారు.

# ఎమ్మెల్యే పెద్ది కృషి మరువలేనిది



**నర్సంపేట, ఆగస్టు 31, ప్రభాతవార్త**

నర్సంపేట నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు ముందుకు సాగుతున్న ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి కృషి మరువలేనిదని ఎంపిపి ఊడ్గుల సునిత ప్రవీణ్‌గౌడ్ పేర్కొన్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో అంతర్గత సీసీ రోడ్లు, గ్రామాలను అనుసందానం చేసేందుకు బీటీ రోడ్ల ఏర్పాటు కోసం కోట్ల రూపాయల నిధులను నర్సంపేట ఎమ్మెల్యే కృషితో ముఖ్య మంత్రి కేసిఆర్ విడుదల చేశారని వారు పేర్కొన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా మండలంలోని దస్తగిరిపల్లె గ్రామం నుండి, వెంకటపాలెం చెరువు మీదుగా నల్లబెల్లి మండల కేంద్రం వరకు రహదారి సౌకర్యం కలగానే మిగిలిపోవడంతో ఇది గుర్తించిన ఎమ్మెల్యే పెద్ది సుమారు రెండున్నర కిలో మీటర్ల ఈ రహదారి నిర్మాణం కోసం జీవో నెంబర్ 396 ద్వారా ఒక కోటి 80 లక్షల నిధులు బీటీ రోడ్డు కోసం కృషి చేయడం అభినందనీయమన్నారు. ఇలాంటి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టి కృషి చేసినందుకు నల్లబెల్లి మండల ప్రజలు రాజకీయాలకు అతీతంగా ఎమ్మెల్యే పెద్దిని అభి నందిస్తున్నారన్నారు. అనంతరం ముఖ్యమంత్రి కేసిఆర్, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.

**కొండాయిల్‌పల్లిలో..**

మండలంలోని కొండాయిల్‌పల్లి గ్రామంలో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం, తారురోడ్డు నిర్మాణం పూర్తి చేసేందుకు నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి కృషి చేయడంతో పాటు నిధులను విడుదల చేయించినందుకు గాను కొండాయిల్‌పల్లి సర్పంచ్ మామిండ్ల మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పెద్ది, కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు పెంద్యాల శ్రీలత, సుధాకర్, బొట్ల సువర్ణ ఎల్లస్వామి, గ్రామ పార్టీ అద్యక్షుడు బాషబోయిన రాజు, కక్కెర్ల కృష్ణ, నాయకులు బొనగాని మోహన్, సురేష్, కుమారస్వామి, నర్సయ్య తిరుపతి రాజు, మొగిళి, రజినీకాంత్, ఉపసర్పంచ్ బొనగాని సదయ్య, వీరమల్లు, రవికుమార్, నరేష్, విజయ్, సాంబయ్య, ముకుందరెడ్డి, రాంచంద్రు, లింగారెడ్డి, సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీటీ రోడ్డు నిర్మాణంపై హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు



**నర్సంపేట, ఆగస్టు 31, ప్రభాతవార్త**

పట్టణ పరిధిలోని కమ్మపల్లి నుండి మాందాపురం వరకు ఒక కోటి 60లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం గురువారం చేస్తూ జడ్పిటిసి కోమాండ్ల జయక్క, గ్రామ సర్పంచ్ రంగారెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసిఆర్, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఎన్నో ఏండ్ల తమ బీటీ రోడ్డు నిర్మాణ కళ ఎమ్మెల్యే పెద్ది ప్రత్యేక చొరవతో సాకారమైనందున వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు మల్లయ్య, ప్రధాన కార్యదర్శి చిలువేరు శ్రీనివాస్, ఎంపిటిసి విజయ ప్రతాప్‌రెడ్డి, సర్పంచి తిరుపతి, గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు అల్లె రవికుమార్, ఆప్షన్ నెంబర్ దుప్పటి మధుసూదన్, పార్టీ సీనియర్ నాయకులు బేరం మాధవరెడ్డి, మిట్టకడుపుల చిరంజీవి, పెండ్యాల అల్లె రాజు, మిట్ట గడపల పెద్ద రవి, అల్లె కొమురయ్య, కరెంటు జైపాల్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, హరిప్రసాద్, అమర్, రాజాలు, మహేషన, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులందరికీ గొర్రెలను పంపిణి చేస్తాం

**దుగ్గొండి, ఆగస్టు 31, ప్రభాతవార్త**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడుత గొర్రెల పంపిణి కార్యక్రమంలో లబ్ధిదారులందరికీ గొర్రెలను పంపిణి చేస్తామని జడ్పివైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ అన్నారు. మండలంలోని చాపలబండ గ్రామంలో గురువారం లబ్ధిదారులకు 5 యూనిట్ల గొర్రెల పంపిణి చేశారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ మాట్లాడుతూ నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సహకారంతో త్వరలో లబ్ధిదారులకు గొర్ల పంపిణి చేయడం జరుగుతుందని అన్నారు. గతంలో చాపలబండ గ్రామంలో వచ్చిన యాంత్రాక్స్ వల్ల నష్టపోయిన గడల సాంబయ్యకు ఈ సందర్భంగా గొర్రెలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, పవువైద్యాధికారి శారధ, చాపలబండ, క్లస్టర్ ఇంచార్జి కంచరకుంట్ల శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ రజిత ఉమేష్‌రెడ్డి, ఎంపిటిసి పిండికుమారస్వామి, ఏడెల్లి కిషన్‌రెడ్డి, కోరండ్ల లింగయ్య, పిఎస్‌సిఎస్ డైరెక్టర్ గుడిపల్లి మల్లారెడ్డి, బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు ముత్యాల స్వామి, గుడిపల్లి శ్రీనివాస్‌రెడ్డి, పరికి కట్టయ్య, కన్నబోయిన వేణు, కాస రవి, నానబోయిన రాజుతో పాటు తదితరులు పాల్గొన్నారు.



# బొల్లికొండ గ్రామంలో వాటర్‌ప్లాంట్ ప్రారంభం



**నెక్కొండ, ఆగస్టు 31, ప్రభాతవార్త**

బొల్లికొండ గ్రామంలో గురువారం బాలవికాస వాటర్ ప్లాంట్‌ను సంస్థ ప్రతినిధులు కందుల ప్రతాప్‌రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామస్తులు బాలవికాస వాటర్‌ప్లాంట్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. స్వచ్ఛమైన నీటిని త్రాగి అనారోగ్య సమస్యలను నివారించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మేనేజర్ మరియు బాలమోహన్‌రెడ్డి, ప్రాజెక్టు కోఆర్డినేటర్, విమల, ఫీల్డ్ కోఆర్డినేటర్‌తో పాటుగా గ్రామ సర్పంచ్ ఉపసర్పంచ్ వార్డు మెంబర్లతో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## మైనార్టీల సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయం

### నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుందర్శన్‌రెడ్డి

**నర్సంపేట, ఆగస్టు 31, ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్రంలో మైనార్టీల సంక్షేమమే ప్రభుత్వ ముఖ్య ధ్యేయమని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. గురువారం నర్సంపేట నియోజకవర్గంలోని ముస్లిం మైనారిటీ, క్రైస్తవ ప్రార్థన ఆలయాలు అనగా చర్చీలు, మజీద్‌లు, దర్గాలు, ఖబర్‌స్థాన్ మరమ్మత్తుల కొరకు నిధులను మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వం మొత్తం 4 కోట్ల 79 లక్షల రూపాయల నిధులు మంజూరైన సందర్భంగా నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డికి హర్షం వ్యక్తం చేస్తూ ఆయా మతాల ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో పలు గ్రామల్లో మొత్తం 36 చోట్ల ఉన్నట్టి మజీద్, దర్గా, ఖబస్తాన్‌ల మరమ్మత్తుల కొరకు రూ2 కోట్ల 54లక్షలు విడుదలయ్యాయి. అదేవిధంగా క్రిస్టియన్ మతస్తులకు సంబంధించి నియోజకవర్గంలోని మొత్తం 107 చర్చీల అభివృద్ధి పనులు, ఇతరాత్ర మరమ్మత్తుల కొరకు రూ.2 కోట్ల 25లక్షల రూపాయలు నిధులు మంజూరయ్యారు. వాటర్ పెసిలిటీస్, పెయింటింగ్ వర్క్, విద్యుత్ అండ్ టాయిలెట్స్ ఏర్పాటు, ఫ్లోర్ నిర్మాణం, కిచెన్‌షెడ్స్ అండ్, అడిషనల్ రూమ్స్, కాంపౌండ్ వాల్స్ ఏర్పాటు కొరకు ఈ యొక్క నిధులను ఖర్చుపెట్టనున్నారు. ఇట్టి పనులు త్వరితగతిన ప్రారంభించి సకాలంలో పూర్తి చేయనున్నట్లు తెలిపారు.

## డివిజన్‌లో ఘనంగా రాఖీ వేడుకలు



**నర్సంపేట, ఆగస్టు 31, ప్రభాతవార్త**

రాఖీ పౌర్ణమిని పురస్కరిం చుకొని డివిజన్‌లోని పలు ప్రాం తాలలో గురువారం రక్షాబందన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వ హించుకున్నారు. సోదరభావం, అన్నాచెల్లెల్ల బందానికి ప్రతీకగా నిలిచే రక్షాబందన్ కార్యక్రమంలో భాగంగా పలువురు మహిళలు తమ సోదరులకు, స్నేహితులకు రాఖీలు కట్టి ఆశీర్వదించారు. 24వ వార్డు దార్ల రమాదేవి స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డికి రాఖీ కట్టి ఆశీర్వాదం తీసుకున్నారు. అదేవిధంగా పట్టణంతో పాటు పలు గ్రామాల్లో ఈ పండుగను ఎంతో సంతోషంగా నిర్వహించుకున్నారు.

**నల్లబెల్లిలో....**

అన్నచెల్లెల్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రక్షాబందన్(రాఖీపండుగ) మండలంలోని అన్ని గ్రామాలలో గురువారం ఘనంగా జరుపుకున్నారు. ప్రతి గ్రామంలో సోదరీసోదర భావంతో సంబరాలు అంబరాన్ని అంటే విధంగా కోలాహలంతో ప్రతి కుటుంబం ఆనందంతో రాఖీ పౌర్ణమి వేడుకలను జరుపుకున్నారు. దీంతో ప్రతీ గ్రామంలో జన సందోహం భారీగా కనిపించింది. రాఖీ షాపుల్లో వేకువ జామునుండే రాఖీలు కొనుగోలు చేసేందుకు మహిళలు పోటెత్తారు. అన్నకు చెల్లెలు కట్టే రాఖీ తనకు తోడుగా ఉంటాడు నా సోదరుడు అని మా రక్త సంబంధం జన్మ, జన్మలకు విడిపోదని తెలియజెప్పే విధంగా సంతోషకరంగా రాఖీ పౌర్ణమి వేడుకలను జరుపుకున్నారు.

## ఆత్మీయ అనుబంధాలకు ప్రతీక రాఖీపండుగ

**బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రమణా రెడ్డి**



**వెంకటాపూర్, ఆగస్టు 31, ప్రభాతవార్త :** అనురాగం, ఆత్మీయ అనుబంధాలకు రాఖీ పండుగ ప్రతీకగా నిలుస్తుందని బిఆర్ఎస్ వెంకటాపూర్ మండల అధ్యక్షులు లింగాల రమణారెడ్డి అన్నారు. రాఖీ పండుగ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నా చెల్లెలు, అక్కా తమ్ముళ్ల మధ్య ఉండే ప్రేమానురాగాలు వెలకట్టలేనివని తెలిపారు. రాఖీ పండుగ ఒక కుటుంబంలోనే కాక యావత్ సమాజంలో సోదర భావాన్ని పెంపొందిస్తుందని ఆయన పేర్కొన్నారు. భిన్నత్వంలో ఏకత్వం చాటుతూ ఇలాంటి పర్వదినాలు జరుపుకోవడం మన సంస్కృతి గొప్పతనమని తెలిపారు. మహిళల సంక్షేమం కోసం సిఎం కేసిఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు రూపొందించారని ఆయన పేర్కొన్నారు.

## సమ్మయ్యకు రాఖీ కట్టిన జడ్పీ చైర్మన్



**ములుగు, ఆగస్టు 31, ప్రభాతవార్త :** రాఖీ పండుగను పురస్కరించుకొని ములుగు పట్టణానికి చెందిన దళిత నాయకుడు బొచ్చు సమ్మయ్యకు జడ్పీ చైర్మన్, బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ అభ్యర్థి బడే నాగజ్యోతి గురువారం ఉదయం రాఖీ కట్టారు. ఈ సందర్భంగా బొచ్చు సమ్మయ్య ఆడబిడ్డ నాగజ్యోతికి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.

## పైడాకులకు రాఖీ కట్టిన ఎమ్మెల్యే సీతక్క



**ములుగు, ఆగస్టు 31, ప్రభాతవార్త :** రాఖీ పండుగను పురస్కరించుకొని కాంగ్రేస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే సీతక్క, ములుగు కాంగ్రేస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్‌కు గురువారం రాఖీ కట్టి తన సోదరి భావాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన సీతక్కకు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వాదం తీసుకున్నారు.

## మంత్రులను కలిసి బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు

**బిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించుకు తీరాలని**

**మంత్రులు హరీష్‌రావు, దయాకర్ రావుల సూచన**



**ములుగు, ఆగస్టు 31, ప్రభాతవార్త :** ఇటీవల నూతనంగా ములుగు జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడిగా నియమితులైన ఏటూరునాగారం మండలం రామన్నగూడెం గ్రామానికి చెందిన కాకులమర్రి లక్ష్మణ్ బాబు గురువారం హైదరాబాద్‌లో మంత్రులను కలిశారు. తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖా మంత్రి హరీష్ రావును, రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ శాఖా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, స్త్రీ శిశు, గిరిజన సంక్షేమ శాఖా మంత్రి, ములుగు జిల్లా ఇంచార్జీ మంత్రి సత్యవతి రాథోడ్‌ను, రైతు బంధు సమితి రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డిలను ఆయన మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రులు లక్ష్మణ్ బాబుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ ములుగు జిల్లాలో బిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేయాలని అన్నారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించే దిశగా కృషి చేయాలని వారు సూచించారు. ములుగు బిఆర్ఎస్ అభ్యర్థి, ప్రస్తుత జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని వారు తెలిపారు. పార్టీలో ఉన్న నాయకులను, కార్యకర్తలను సమన్వయం చేస్తూ ములుగు జిల్లాలో బిఆర్ఎస్ అంటేనే తిరుగులేని పార్టీగా తయారు చేయాలని మంత్రులు లక్ష్మణ్ బాబుకు సూచించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, జడ్పీ ఫ్లోర్ లీడర్ తుమ్మల హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## మాజీ జడ్పీటీసీ రాజధానికి పిలిపించుకున్న మంత్రి

**బిఆర్ఎస్‌లో చేరాలని ఆహ్వానం పలికిన కాకులమర్రి**

**పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి తగిన ప్రాధాన్యత ఇస్తాం**

**బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు**



**ములుగు, ఆగస్టు 31, ప్రభాతవార్త :** ఇటీవల వైఎస్సార్‌టిపి పార్టీకి మూకుమ్మడి రాజీనామాలు ప్రకటించి బిఆర్ఎస్ పార్టీలో చేరేందుకు సుముఖంగా ఉన్న వైఎస్సార్‌టిపి మాజీ జిల్లా అధ్యక్షుడు, తాడ్వాయి మాజీ జడ్పీటీసీ రామ సహాయం శ్రీనివాస్ రెడ్డిని రాష్ట్ర పంచాయతీ గ్రామీణాభివృద్ధి శాఖ మం త్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నూతనంగా నియమితులైన బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకుల మర్రి లక్ష్మణ్ బాబు ద్వారా హైదరాబాద్ పిలిపించుకున్నారు. మొదటగా శ్రీనివాస్ రెడ్డి జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన లక్ష్మణ్ బాబును మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మణ బాబు మాట్లాడుతూ ములుగు జిల్లాలోని వైఎస్సార్‌టిపి క్యాడర్ మొత్తాన్ని బిఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్నామని, వారికి తగిన గుర్తింపు ఇస్తామని లక్ష్మణ్ బాబు పేర్కొన్నారు. ములుగు జిల్లాలో గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఏ పార్టీ చేయని అభివృద్ధిని సిఎం కేసిఆర్ పదేళ్లలో చేశారని తెలిపారు. ములుగు జిల్లా ప్రజల ఆకాంక్ష మేరకు 2018 లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అజ్మీర చందూలాల్ గెలువకున్నా, ఇచ్చిన మాటకు కట్టుబడి సిఎం కేసిఆర్ ములుగును జిల్లాగా ప్రకటించారని, అదే విధంగా కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేపడుతున్నారని లక్ష్మణ్ బాబు అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టరేట్ భవనంతో పాటు పలు శాఖల ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేసి ములుగు జిల్లా ప్రజలకు పాలనను అందుబాటు లోకి తీసుకువచ్చారని ఆయన తెలిపారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఆదుకున్నారని ఆయన అన్నారు. సిఎం కేసిఆర్ ములుగు జిల్లాతో పాటు, తెలంగాణ రాష్ట్రంలో చేసిన అభివృద్ధిని చూసి బిఆర్ఎస్‌లో చేరాలని లక్ష్మణ్ బాబు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ములుగు జడ్పీ ఫ్లోర్ లీడర్, గోవిందరావుపేట జడ్పీటీసీ తుమ్మల హరిబాబు, రామసహాయం శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## డా.అప్పయ్య ఇంట్లో రాఖీ పౌర్ణమి వేడుకలు

**సోదరీమణులతో పాటు సెకండ్**

**ఏఎన్ఎంలు రాఖీ కట్టి శుభాకాంక్షలు**



**ములుగు, ఆగస్టు 31, ప్రభాతవార్త :** రాఖీ పౌర్ణమి పండుగను పురస్కరించుకొని డిఎంఅండ్‌హెచ్‌ఓ డా. అల్లెం అప్పయ్య ఇంట్లో రాఖీ పౌర్ణమి వేడుకలు గురువారం ఘనంగా జరుపుకున్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అప్పయ్య కు ముగ్గురు సోదరీమణులు నారక్క, విజయ, శ్యామలలు కాగా వారు రాఖీ పౌర్ణమి సందర్భంగా ములుగుకు వచ్చి అప్పయ్యను, ఆయన సతీమణిని కూర్చోబెట్టి రాఖీలు కట్టి తమ సోదరి ప్రేమను చాటుకున్నారు. ప్రతి సంవత్సరం రాఖీ పర్వదినం సందర్భంగా వచ్చి రాఖీలు కట్టడం జరుగుతుంది. ఈ సందర్భంగా వారు స్వీట్లు తినిపించి ఆశీర్వాదం తీసుకున్నారు. కాగా ములుగు జిల్లా కేంద్రంలోని సెకండ్ ఏఎన్ఎంలు రాఖీ పౌర్ణమి సందర భంగా డా. అప్పయ్యకు రాఖీలు కట్టి తమ సోదర ప్రేమను చాటుకున్నారు. ఈ సందర్భంగా డా. అప్పయ్య మాట్లాడుతూ రాఖీ పౌర్ణమి అనేది అన్నా తము ముళ్లు, అక్కా చెల్లెల్ల ప్రేమానుబంధాలకు ప్రతీకలని అన్నారు. అలాగే ఏఐటియుసి జిల్లా ప్రధానకార్యదర్శి జంపాల రవీందర్‌తో పాటు పలువురికి సెకండ్ ఏఎన్ఎంలు రాఖీ కట్టారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పాయం సరోజన, కోడి సుజాత తదితరులు పాల్గొన్నారు.

# మచ్చాపూర్ గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం




**గోవిందరావుపేట ప్రభాతవార్త:** గోవిందరావుపేట మండలం కేంద్రంలోని మచ్చాపూర్ గ్రామంలో దళిత వాడలో గురువారం పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ అల్లం రాజకుమార్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా ఎంపీడీవో జై ప్రవీణ్ కుమార్, పస్రా ఎస్సై షేక్ మస్తాన్‌లు పాల్గొన్నారు. పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాటాడుతూ, రాజ్యాంగం ద్వారా కల్పించిన పౌర హక్కులపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగిఉండాలని అన్నారు. హక్కులకు ఎలాంటి భంగం కలిగిన చట్టపరమైన చర్యలు చేపట్టి హక్కుల సాధనకు కృషి చేయాలన్నారు, హక్కులు ఎలా వినియోగించుకోవాలి, దళితుల భూసమస్యలు ఉంటే రెవెన్యూ అధికారులును కలిసి పరిష్కరించుకోవాలని తెలిపారు. కుల వివక్షత చూపి దూషించిన దాడులు చేసిన వెంటనే అట్టి వ్యక్తులపై పోలీస్‌లకు ఫిర్యాదు చెయ్యాలని, అట్టి వ్యక్తులపై ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు అవుతాయని ఎవ్వరికి భయపడాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఉట్ల మోహన్, ఉట్ల లక్ష్మయ్య, అల్వాల కనకయ్య, దరిపెల్లి మురళీ మనోహర్, మహాంకాళి సాంబయ్య, బొజ్జ సమ్మయ్య, పోలపాక రఘుపతి, ఉట్ల రాణా ప్రతాప్, ఉట్ల సాంబయ్య, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ జర్నలిస్టుల ఫోరం ములుగుజిల్లా అధ్యక్షుడిగా ముతేష్ నియామకం



**ఏటూరునాగారంరూరల్ ప్రభాతవార్త:** మాదిగ జర్నలిస్టుల ఫోరమ్ ములుగు జిల్లా అధ్యక్షుడిగా ఏం పెళ్లి ముతేష్‌ను నియమించినట్లు ఎం జె ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చుంచు రవి గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ముతేష్ మాట్లాడుతూ మారుమూల ఏటూరునాగారం మండల కేంద్రానికి చెందిన నన్ను ములుగుజిల్లా అధ్యక్షుడిగా నియమించినందుకు జాతీయ అధ్యక్షుడు తిప్పరపు లక్ష్మణ్, రాష్ట్ర అధ్యక్షుడు గాదె రమేష్, రాష్ట్ర కార్యదర్శి చుంచు రవిలకు కృతజ్ఞలు తెలిపారు. నామీద నమ్మకంతో ఈ పదవిని అప్పగించిన బాధ్యతను ఉద్యమంలో మాదిగ జర్నలిస్టుల భాగ్యస్వాములు అయ్యేవిధంగా కొనసాగేలా చేసి మాదిగ జర్నలిస్టులకు సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానని అన్నారు.

జనగామ వార్త



# అంతర్జాతీయ అధ్యక్షుని ప్రశంసలందుకున్న జిల్లా గవర్నర్ లయన్ కన్నా



జనగామ టౌన్, ఆగస్టు 31, ప్రభాతవార్త: అవిభక్త వరంగల్ జిల్లా పరిధిలో విస్తరించి ఉన్న 320ఎఫ్ జిల్లాకు గత లయనిస్టిక్ సంవత్సరం 2022-23 జిల్లా గవర్నర్‌గా పనిచేసిన లయన్ కన్న పరశురాములుకు అరుదుగా లభించే అంతర్జాతీయ అధ్యక్షుని ప్రశంసాపత్రం లభించింది. అంతర్జాతీయ అధ్యక్షుడు బ్రియాన్ ఇ శిహన్ దస్తురితో కన్నా సేవలను ప్రశంసిస్తూ పంపిన ప్రశంసాపత్రం గురువారం కన్న పరశురాములు కొరియర్ ద్వారా అందుకున్నారు. జిల్లాలో నూతన క్లబ్‌ల విస్తరణ, సభ్యత్వ పెరుగుదల, లయన్స్‌క్లబ్స్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ నిధికి విరాళాల సేకరణలో విశేష రీతిలో కృషి చేయడంతోపాటు క్లబ్‌లకు అంతర్జాతీయ సంస్థ నిర్దేశించిన సేవా కార్యక్రమాలు నిర్వహించుటలో చక్కని మార్గ నిర్దేశం చేయుటలో కన్నా సఫలం అయ్యారు. సంవత్సరం ముగింపు దశలో కాన్స్టిట్యూషనల్ ఏరియా ఆరు ఇస్లామి దేశాల పరిధిలో నిర్వహించిన పోటీలో జూన్ నెలలో ఐదు నూతన క్లబ్‌లు విస్తరించి సిల్వర్ అంబాసిడర్ గవర్నర్ అవార్డు కైవసం చేసుకున్న కన్నాను సీఏ 6 ఏరియా లీడర్ పూర్వ ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఆర్.సునీల్ కుమార్ ప్రత్యేక జ్ఞాపికతో అభినందించారు. 1985లో జనగామ క్లబ్ సభ్యునిగా లయన్స్ వసుదైక కుటుంబంలో చేరిన కన్న పరశురాములు 1992 జనగామ ఆబాద్ క్లబ్ చార్టర్ అధ్యక్షునిగా బాధ్యతల స్వీకరణతో మొదలైన సేవా ప్రస్థానం జోన్‌చైర్మన్, రీజియన్ చైర్మన్, జిల్లా క్యాబినెట్ కార్యదర్శి పిఆర్‌ఓ తదితర అనేక రకాల పదవీ బాధ్యతలు నిర్వహించారు. 2020-21లో సెకండ్ వైస్ జిల్లా గవర్నర్‌గా వందశాతం ప్రతినిధుల ఆమోదం పొంది ఎన్నికయ్యారు. మరుసటి సంవత్సరం ఫస్ట్ వైస్ జిల్లా గవర్నర్‌గా పథోన్నతి పొంది 2022-23లో జిల్లా గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టి ప్రోది చేసుకున్న తన అనుభవాన్ని ఉపయో గించి అనూహ్యమైన రీతిలో ప్రగతిని సాధించి పెద్దల ప్రశంసలు, లయన్స్ సభ్యుల అభినందనలు, అభిమానం చూరగొన్నారు. ప్రస్తుతం 320మల్టిపుల్ కౌన్సిల్ సంయుక్త కార్యదర్శిగా సేవలందిస్తున్న కన్నాకు అంతర్జాతీయ అధ్యక్షుని ప్రశంసా పత్రం లభించడంపట్ల ఇటు జిల్లా నాయకులు, అటు మల్టిపుల్ నాయకులు అభిమానులు శ్రేయోభిలాషులు అభినందనలు తెలియచేశారు.

## మంత్రి హరీష్‌రావుకు రాఖీ కట్టిన ఉడుగుల భాగ్యలక్ష్మీ

లింగాలఘణపురం, ఆగస్టు 31, ప్రభాతవార్త:



లింగాలఘణపురం మండలకేంద్రానికిచెందిన దిశ కమిటీ సభ్యురాలు ఉడుగుల భాగ్యలక్ష్మీ తెలంగాణ భవన్‌లో మంత్రి హరీష్‌రావును మర్యాదపూర్వకంగా కలిసి రాఖీపౌర్ణమి సందర్భంగా హరీష్‌రావుకు రాఖీ కట్టారు. ఈసందర్భంగా ఆమెతోపాటుగా రెడపంగి సైదులు, ఎస్సీ నియోజకవర్గ కోఆర్డినేటర్ గండి శ్రీనివాస్, ఎస్ఎస్ఎల్ మండల అధ్యక్షుడు రమేష్, టీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## సత్యసాయి ట్రస్టు సేవలు అందించాలని కోరిన ఇందిర

స్టేషన్‌ఘన్‌పూర్, ఆగస్టు 31, ప్రభాతవార్త:



పుట్టపర్తిలోని సత్యసాయి సెంట్రల్‌ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ ఆర్‌జె.రత్నాకర్‌ను గురువారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ట్రస్టు ద్వారా చేస్తున్న ఎన్నో గొప్పసేవా కార్యక్రమాలను అభినందిస్తూ ఒకసారి స్టేషన్‌ఘన్‌పూర్‌కు రావాల్సిందిగా ట్రస్టు వారిని ఆమె కోరారు. అదేవిధంగా వారి ట్రస్టు ద్వారా వీలైనంతగా స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో సేవా కార్యక్రమాలు చేయవలసిందిగా వారిని కోరగా వారు సానుకూలంగా స్పందించి తప్పకుండా నియోజకవర్గానికి వచ్చి సేవా కార్యక్రమాలను నిర్వహించి అండగా ఉంటానని హామీ ఇవ్వడం జరిగిందని ఇందిర తెలిపారు.

## బాధిత కుటుంబానికి వైస్ ఎంపీపీ పదివేల ఆర్థికసాయం

స్టేషన్‌ఘన్‌పూర్, ఆగస్టు 31, ప్రభాతవార్త: మండలంలోని తాటికొండ గ్రామ పంచాయతీ సిబ్బంది పనిచేస్తున్న పోకల నరేష్ తాత పోకల శ్రీశైలం అనారోగ్య కారణాలతో మృతిచెందారు. ఈసందర్భంగా గురువారం వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10వేలు ఆర్థికసాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మారపాక రాములు, వార్డుసభ్యులు ఉమ్మగోని రామరాజు, యూత్‌నాయకులు పాలకుర్తి నాగరాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## కడియంను కలిసిన మండల నాయకులు

చిల్పూర్, ఆగస్టు 31, ప్రభాతవార్త:



చిల్పూర్ మండల నాయకులు ఎమ్మెల్సీ కడియం శ్రీహరికి నియోజకవర్గ ఎమ్మెల్యే టికెట్‌ను కేసీఆర్ ప్రకటించినందున ఎమ్మెల్సీ స్వగృహానికి మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు మామిడాల లింగారెడ్డి ఆధ్వర్యంలో మండల ఎంపీపీ బొమ్మశెట్టి సరిత బాలరాజు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల యువసేన సోషల్ మీడియా అధ్యక్షులు ఇల్లందుల విజయ్, గజ్జల దామోదర్, పొన్నం శ్రీనివాస్, ఎండి.షకీల్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బంజారాల తీజ్ ఉత్సవాలు

దేవరుప్పుల, ఆగస్టు 31, ప్రభాతవార్త:



దేవరుప్పుల మండలంలోని మాధాపురం తూర్పుతండాలో తీజ్ ఉత్సవాలకు ముఖ్య అతిథిగా టీపీసీసీ సభ్యులు డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో లక్ష్మీనారాయణ నాయక్ మాట్లాడుతూ లంబాడాల కుల దైవం సేవాలాల్ మెరియాయాడి దేవతలకు గోధుమనారుకు నిష్టగా తొమ్మిదిరోజులు ఇంటి ఆడపడుచులు కన్నెపిల్లలు ఎంతో భక్తి శ్రద్ధలతో కుటుంబ సుఖసంతోషాలతో ఉండాలని శ్రావణమాసం చివరి రోజుల్లో నిమజ్జనం చేస్తారని మాట్లాడారు. ఈకార్యక్రమంలో భూక్యనాయక్, మాకు నాయక్, అరవింద్, నామానాయక్, కృష్ణ, పూర్ణ, చందు, నర్సింహా తండావాసులు పాల్గొన్నారు.

## అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్

బచ్చన్నపేట, ఆగస్టు 31, ప్రభాతవార్త:



మండలకేంద్రంతోపాటు అన్ని గ్రామాల్లో రాఖీ పండుగను ఘనంగా జరుపుకు న్నారు. అక్కాచెల్లెళ్లు, అన్నదమ్ముల మధ్య అనురాగాలకు ప్రతీకగా నిలిచే రాఖీపండుగ గురువారం ఘనంగా నిర్వహించుకున్నారు. అన్నదమ్ముల ఇంటికి చేరుకున్న సోదరీమణులు తమ అనుబంధాన్ని చాటేలా రాఖీలు కట్టి తమ బంధాన్ని గుర్తుచేశారు. ఈసందర్భంగా ఒకరినొకరు మిఠాయిలు తినిపించుకుని ఆశీర్వాదం పొందారు. రాఖీ కట్టి తమ ఆనందాన్ని పంచుకున్నారు.

## ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

కొడకండ్ల, ఆగస్టు 31, ప్రభాతవార్త:



మండలకేంద్రంలోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద గురువారం మహిళా సంఘం సహాయ వివోఏలకు నెలనెలా జీతాలు పెంచినందుకు సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా వీవోఏలు మహిళా సంఘం సీఏలు, ప్రజాప్రతినిధులు, వివోఏ అంగం అధ్యక్షుడు తిరుమలరెడ్డి, స్థానిక సర్పంచ్ పసునూరి మధుసూదన్ మాట్లాడుతూ రక్షాబంధన్ కానుకగా, రాష్ట్రంలోని మహిళా సంఘాల సహాయకు (వీవోఏ)ల వేతనాలను పెంచాలని సీఎం కేసీఆర్, రాష్ట్ర పంచాయతీ శాఖ, గ్రామీణ అభివృద్ధిశాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు. సీఎం నిర్ణయం మేరకు వీరి వేతనాలకు రూ.8వేలకు పెరగనున్నాయని, తద్వారా రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న 17,608మంది ఐకేపీ మహిళాసంఘాల సహాయకులకు లబ్ధి చేకూరనుందని, సీఎం కేసీఆర్ నిర్ణయం మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసిందని, పెంచిన వేతనాలు సెప్టెంబరు నెల నుంచి అమలులోకి వస్తాయని, వేతనపెంపు ద్వారా ఏడాదికి రూ.106కోట్లు ప్రభుత్వ ఖజానాపై అదనపు భారం పడనున్నది, అయినా ఖర్చుకు వెనుకాడకుండా మహిళా సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్, దయాకర్‌రావు మానవీయ కోణంలో వేతనపెంపు నిర్ణయం తీసుకున్నారన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఈజీఎస్ డైరెక్టర్ అందె యాకన్న, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు స్థానిక సర్పంచ్ పసునూరి మధుసూదన్, ఎంపీటీసీలు కె.విజయలక్ష్మీ, అమరేందర్‌రెడ్డి, వివోఏల అధ్యక్షులు తిరుమల్‌రెడ్డి, అన్నపూర్ణ, కవిత, రజిత, రమాతరం కవిత, పాకాల లక్ష్మణ్, వాళ్య, సైదులు, యాదగరి, సిసి దండంపెల్లిసోమయ్య, ఆసిఫ్, దూలం సతీష్, పలువురు వీఏవోలు, మహిళ సంఘాల సీఏలు, ప్రతినిధులు పాల్గొన్నారు.

## రైతుహక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షుడిగా మనోజ్‌రెడ్డి

చిల్పూర్, ఆగస్టు 31, ప్రభాతవార్త: చిల్పూర్ మండలం శ్రీపతిపల్లి గ్రామం నుంచి జిల్లా రైతుహక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షులుగా మనోజ్‌రెడ్డి ఎన్నికయ్యారు. మనోజ్‌రెడ్డి రైతు కుటుంబం నుంచి ఎదిగి డైరీఫామ్, పాడిపశువులు, గ్రామ ప్రియా కోళ్ల పెంపకంతో రైతులకుఅ ండగా ఉంటూ రైతులకోసం రైతుల అభివృద్ధికోసం కష్టపడుతున్నందున జిల్లా అధ్యక్షులుగా నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు బాలుయాదవ్ తెలిపారు. ఈసందర్భంగా మనోజ్‌రెడ్డి మాట్లాడుతూ రైతును రాజుగా చూడటమే తన లక్ష్యం అని, రైతులకోసం మల్లన్న రిజర్వాయర్ నుంచి నీళ్లు రావడంకోసం ఎంతో కృషిచేశానని, త్వరలో నీరు అందుతుందని, రైతులకు అండగా ఉంటానని తెలిపారు.

# జాతీయ లోక్ అదాలత్ కు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు

## వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె.రాధాదేవి





**వరంగల్ ఆగష్టు 31 ప్రభాతవార్త:** గౌరవ జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, సెప్టెంబర్ 9న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను వరంగల్ జిల్లా కోర్టు, నర్సంపేట మండల కోర్టులో నిర్వహించడానికి అన్ని పూర్తి ఏర్పాట్లు చేస్తున్నామని వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె.రాధాదేవి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె గురువారం జిల్లా కోర్టు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో న్యాయమూర్తి మాట్లాడుతూ కక్షిదారులు తమ కేసులను సెప్టెంబర్ 2నుండి 9 సాయంకాలం 5గంటల వరకు రాజీ కుదుర్చుకునేలా ప్రీ లోక్ అదాలత్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రీ లోక్ అదాలత్‌లో రాజీపడదగు క్రిమినల్, సివిల్ కేసులు, భూ తగాదాల కేసులు, మోటార్ వెహికిల్ యాక్సిడెంట్ కేసులు, వివాహ కుటుంబ తగాదా కేసులు, బ్యాంకు, చెక్ బౌన్స్, ఎలక్ట్రిసిటీ, చిట్ ఫండ్, బిజాస్టర్ మేనేజ్మెంట్ కేసులు, ఇన్సూరెన్స్ కేసులు, ఎక్సైజ్ కేసులు, విద్యుత్ చోరీ, కన్సూమర్ ఫోరమ్‌కేసులు, ట్రాఫిక్ ఈ ఛాలన్ కేసులు ప్రీ లిటిగేషన్ కేసులు ఇతర రాజీపడదగు కేసులను ఇరుపక్షాల అంగీకారంతో పరిష్కరించుటకు మంచి అవకాశం అన్నారు. జీతీయ లోక్ అదాలత్ లో రాజీపడదగు కక్షిదారులు తమ కేసుల వివరాలను సంబంధిత కోర్టులలో తెలియపరిచి, రాజీ కుదుర్చుకుని, కోర్టుల చుట్టూ తిరగకుండా ప్రశాంతమైన జీవనాన్ని కొనసాగించాలని సూచించారు. ఈ ప్రీ లోక్ అదాలతో పట్ల ఎటువంటి సలహాలకైననూ, ఏదేని న్యాయసహాయం కొరకు అయిననూ న్యాయసేవాధికార సంస్థ ను ఆశ్రయించి, ఉచిత న్యాయ సలహాలు, సూచనలు పొందవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ప్రీ లోక్ అదాలత్ పట్ల సమాచారం కొరకు 9391807362 నంబర్ కు కాల్ చేసి, సందేహాలను నివృత్తి చేసుకోగలరని తెలిపారు.

వరంగల్ వార్త

# రానున్న శతాబ్దంలో జీవ నైపుణ్యాలే కీలకం

## వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ నవనిర్మాణ్ కోచ్ డా.వల్లాల పృథ్వీరాజ్




**వరంగల్ ఆగష్టు 31 ప్రభాతవార్త:** రాబోవు తరాలకు జీవ నైపుణ్యాలే కీలకంగా మారనున్నాయని వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ నవనిర్మాణ్ కోచ్ డా.వల్లాల పృథ్వీరాజ్ అన్నారు. గురువారం వాసని క్లబ్ వరంగల్ అద్వర్యంలో వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించిన యుఆర్ టాప్పర్ శిక్షణ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు వివిధ జీవ నైపుణ్య అంశాల పై అవగాహనా కల్పించారు, విద్యార్థులు డోమైన్ విజ్ఞానంతో పాటు సాఫ్ట్ స్కిల్స్ పై ప్రాధాన్యత పెంచుకోవాలని తెలిపారు. మారుతున్నా సాంకేతికతకు అనుగుణంగా విద్యార్థులలో మార్పులు రావాలని సాంకేతిక అబివృద్ధి మానుకొవాలి మనుగడతో పాటు నాణ్యమైన జీవన విధానంకు తోడ్పడి మానవీమ విలువలే ప్రధాన భూమిక వహించాలని అన్నారు. విద్యార్థులు తమ విలువైన సమయాన్ని అంతర్జాలంలో గడపటం కంటే క్షేత్ర స్థాయిలో ప్రజలతో గడపాలని, సమాజమే కొన్ని నైపుణ్యాలను నేర్పుతుందని సోషల్ మీడియాకు బానిస కాకుండా డ్రగ్స్ కు దూరంగా ఉండి, లక్ష్యాన్ని సాదించే ధీశగా అడుగులు వేయాలని సూచించారు. అనంతరం కళాశాల,వాసవి క్లబ్ వరంగల్ వారు నవనిర్మాణ్ కోచ్ డాక్టర్ వల్లాల పృథ్వీరాజ్ ను శాలువా, జ్ఞాపిక, బోకేతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సపాల్ డా.బి ప్రభాకర్, వాసవి క్లబ్ వరంగల్ అధ్యక్షులు ఆచార్య గుంటూరు వెంకటనారాయణ, వేనిశెట్టి ఉమామహేశ్వర్, గన్ను సంపత్ కుమార్, డా.గన్ను నటరాజ్ శేఖర్, బోధనా, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ బస్‌స్టేషన్ నూతన నిర్మాణానికి వెంటనే చర్యలు

## కూడా వైస్ చైర్మన్, జీడబ్ల్యూఎంసీ కమీషనర్ షేక్ రిజ్వాన్‌బాషా

## కూడా, ఆర్టీసి ఉన్నతాధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలన

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:** వరంగల్ బస్‌స్టేషన్‌ను అధునాతనంగా నిర్మించడానికి గాను వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించడానికి చర్యలు చేపట్టాలని కూడా వైస్ చైర్మన్, జీడబ్ల్యూఎంసీ కమీషనర్ షేక్ రిజ్వాన్ బాషా అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన కుడా, ఆర్టీసి అధికారులతో కలిసి వరంగల్ బస్‌స్టేషన్ పరిసరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితంగా నిర్వహించుటకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ఆధునిక విధానాలు, హంగులు, ప్రయాణికులకు వసతి, సదుపాయాలతో ఇంటిగ్రేటెడ్ వరంగల్ బస్‌టర్మినల్ ఏర్పాటు చేయనున్న నేపథ్యంలో ప్రస్తుతమున్న బస్‌స్టేషన్‌కు ప్రత్యామ్నాయంగా ఎస్ఎన్ఎంఎం క్లబ్ ఎదురుగా తాత్కాళికంగా ఏర్పాటు చేసిన బస్ షెల్టర్లను వెంటనే మార్చి బస్సుల రాకపోకలు నిర్వహించుకోవాలని ఆర్టీసి ఆర్ఎంను సూచించారు. మార్చిన వెంటనే పాత భవనాన్ని కూల్చివేసి టర్మినల్ నిర్మాణ పనులు చేపట్టాలని అన్నారు. తాత్కాలిక బస్‌షెల్టర్ల వద్ద ప్రయాణికులకు మౌళిక సదుపాయాలైన విద్యుత్, మంచినీటి సౌకర్యం తదితర ఏర్పాట్లు చేయాలని కుడా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కుడా పి.వో అజిత్‌రెడ్డి, ఈఈ బీంరావు, ఆర్టీసి వరంగల్ రీజనల్ మేనేజర్ వి.శ్రీలేఖ, డీఈ సుధాకర్, వరంగల్2 డిపో మేనేజర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.






# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా రాఖీ వేడుకలు

## ఎమ్మెల్యే నరేందర్ అన్నకు రాఖీలు కట్టిన మహిళా కార్పొరేటర్లు



**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:** రక్షాబంధన్ సందర్భంగా వరంగల్ శివనగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సందడిగా రాఖీ పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో డిప్యూటి మేయర్, మహిళా కార్పొరేటర్లు, అధికారులు, ఇతర సంఘాల మహిళలు, పార్టీ అనుబంధ సంఘాల మహిళలు, ఆర్పీలు, నియోజకవర్గంలోని మహిళలు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌కు రాఖీలు కట్టారు. వారికి ఎమ్మెల్యే నూతన వస్త్రాలు బహూకరించారు. అనంతరం నియోజకవర్గ పలువురు కార్పొరేటర్లకు, నాయకులకు ఎమ్మెల్యే సతీమణి నన్నపునేని వాణి రాఖీ కట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్నా చెల్లెల్ల అనుబంధానికి ప్రతీక రాఖీ పౌర్ణమి అని చెల్లికి అక్కకు అన్న తమ్ముడు రక్ష అని రాష్ట్రంలో మహిళామణుల కోసం అనేక సంక్షేమ పథకాలతో పాటు మహిళలు రక్షణ కోసం ముఖ్యమంత్రి కేసిఆర్ అనేక చర్యలు తీసుకుంటున్నారని ఆడబిడ్డలకు ఒక అన్నలా తాను అన్ని విధాలుగా అండగా నిలుస్తున్నారన్నారు. తనపై ప్రేమతో రాఖీలు కట్టిన సోదరిణిలకు నూతన వస్త్రాలు, మిఠాయిలు పంపిణి చేసి శుభాకాంక్షలు, కృతజ్ఞతలు తెలిపారు.

# లక్కాకులమ్మ జాతర పోస్టర్ ఆవిష్కరణ

**భీమదేవరపల్లి ఆగష్టు 31 ప్రభాతవార్త:** లక్కాకులమ్మ జాతర పోస్టర్ ను గట్ల నర్సింగాపూర్ గ్రామంలో లక్కాకులంబ దేవాలయ వ్యవస్థాపక అధ్యక్షులు కుక్క ముడి ప్రభుదాస్ గురువారం ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శ్రావణమాస సందర్భంగా జాతర నిర్వహిస్తామని ఈ సంవత్సరం సెప్టెంబర్ 6,7,8, తేదీలలో జాతర నిర్వహిస్తున్నామని ఈ జాతరకు హుస్నాబాద్ అక్కన్నపేట చిగురుమామిడి సైదాపూర్ హుజురాబాద్ భీమదేవరపల్లి ఎలుకతుర్తి వేలేర్ మండల భక్తులు హాజరవుతారని ప్రజా ప్రతినిధులైన హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ బాబు జడ్పీ చైర్మన్ సుధీర్ ఎంపీపీ జక్కుల అనిత రమేష్ జెడ్పిటిసి వంగ రవి వివిధ సర్పంచ్లు ఎంపీటీసీలు హాజరవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎర్రబెల్లి చంద్రకళ తిరుపతిరావు, గ్రానైట్స్ అధినేత కోర్ర శ్రీకాంత్, దేవస్తానం చైర్మన్ మండల రవి, ఉపాధ్యక్షుడు చల్లూరి రవి, కమిటీ సభ్యులు రాచర్ల శివకుమార్, కొమురయ్య రంగయ్య రవీందర్ రాజవీరచారి రాజయ్య ప్రభుకర్ సుధాకర్ కుమార్ మధుకర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# రాఖీ సంబరాలు జరుపుకున్న అన్నా చెల్లెల్లు

## అండర్ రైల్వే గేట్ లో రక్షాబంధన్ వేడుకలు

**వరంగల్ ఆగష్టు 31 ప్రభాతవార్త:** అన్నయ్య కలలే పండేను చెల్లాయి మనసే నిండెను అనుకుంటూ అన్నా చెల్లెల్లు ఒకరికొకరు అనురాగం ఆప్యాయతను కలబోసుకుని రక్షాబంధన్ పర్వదినం పురస్కరించుకొని నగరంలోని అండర్ రైల్వే గేట్ ఏరియా శివనగర్లో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు నిర్వహించుకున్నారు. రక్షాబంధన్ అంటే తోబుట్టువులకు ఎల్లవేళలా తోడు నీడగా ఉంటానని అన్నయ్యలు అభయమిచ్చే పర్వదినం రక్షాబంధన్. వివిధ ప్రాంతాలలో సెటిల్ అయిన వారు రక్షాబంధన్ రోజు తమ సోదరుల ఇండ్లకు విచ్చేసి రాఖీ కట్టి మిఠాయి తినిపించి అనుబంధాలను నెమరు వేసుకున్నారు. అందరూ తల్లిదండ్రుల ఇండ్లలో కలుసుకొని ఒకరినోకరు శుభాకాంక్షలు తెలుపుకొని కుశలక్షేమ సమాచారాలు పరస్పరం సంభాషించుకుని తల్లిదండ్రుల కండ్ల ముందర కన్నుల పండుగగా రక్షాబంధన్ వేడుకలు నిర్వహించుకున్నారు. నగరం నుండి వేరే ప్రాంతాలకు వెళ్లి ఉద్యోగాలు చేస్తున్న వారు రక్షాబంధన్ రోజు తమ స్వగృహాలకు చేరుకొని తోబుట్టులతో కలిసి ఆనందోత్సవాల మధ్యన రక్షాబంధన్ వేడుకలు నిర్వహించుకున్నారు.



# 200 మందితో ఎమ్మార్పీఎస్ నేత భాస్కర్‌మాదిగ బీఆర్ఎస్‌లో చేరిక



నేలకొండపల్లి, ఆగస్టు 31 ప్రభాతవార్తః ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు, మాదిగ హక్కుల దండోరా వ్యవస్థాపక అధ్యక్షుడు యాతాకుల భాస్కర్‌మాదిగ నాయకత్వంలోదాదాపు 200మంది ఎమ్మార్పీఎస్ శ్రేణులు గురువారం హైదరాబాద్‌లోని ప్రగతిభవన్ నందు మంత్రి హరీష్‌రావు, ఖమ్మం ఎంపి నామా నాగేశ్వరరావు, పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారికి మంత్రి హరీష్‌రావు, ఎంపి నామా నాగేశ్వరరావు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మార్పీఎస్‌కు రాజీనామా చేసి బిఆర్ఎస్‌లో చేరుతున్నట్లు వారు ప్రకటించారు. అంతకు ముందు నేలకొండపల్లి నుంచి యాతాకుల భాస్కర్‌మాదిగ ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో ఎమ్మార్పీఎస్ శ్రేణులు వాహనాలలో హైదరాబాద్‌లోని ప్రగతిభవన్‌కు ర్యాలీగా తరలి వెళ్ళారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో సిఎం కేసిఆర్ దళితుల అభ్యున్నతి కోసం చేస్తున్న కృషికి ఆకర్షితులై బిఆర్ఎస్ లో చేరుతున్నట్లు ప్రకటించారు. బిఆర్ఎస్‌లో చేరిన వారిలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు యాతాకుల భాస్కర్ మాదిగతో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు కోరేపల్లి శ్రీనివాస్ మాదిగ, ఉమ్మడి జిల్లా యువసేన అధ్యక్షుడు జే.నరేష్‌మాదిగ, జిల్లా అధికార ప్రతినిధి సగరంత్రి కోటేశ్వరరావు, బిసి సంఘం రాష్ట్ర కార్యదర్శి దసారి సతీష్‌యాదవ్, మహబూబ్‌నగర్ జిల్లా ఇంచార్జ్ జేఆర్ కుమార్‌తో పాటు పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, కార్యదర్శి యెన్నబోయిన శ్రీను, నాచేపల్లి, మంగాపురంతండా, అమ్మగూడెం గ్రామాల సర్పంచ్‌లు మందడి రాజేష్, భూక్య సుధాకర్, గండు సతీష్, మండల బిఆర్ఎస్ నాయకులు వజ్జ శ్రీనివాసరావు, మరికంటి రేణుబాబు, నంబూరి సత్యనారాయణ, కుండా శ్రీనివాసరావు, బచ్చలకూరి శ్రీనివాసరావు, దేగల నర్సింహారావు, కొండాకనకప్రసాదు, కుక్కల సామేలు, నల్లాని మల్లిఖార్జునరావు, దాసరి ఉదయ్, మాదాసు ఆదాం తదితరులు పాల్గొన్నారు.





# ఆత్మీయంగా రక్షాబంధన్

## - ఆనందోత్సవాల నడుమ

### రాఖీపౌర్ణమి

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 31 ః మణుగూరు మండలంలో రాఖీపౌర్ణమి పండుగను ప్రజలు గురువారం ఘనంగా జరుపుకున్నారు. అత్యంత ఆత్మీయంగా అన్నాచెల్లెల అనుబంధానికి ప్రత్యేకమైన రక్షాబంధన్‌ను ఎంతో ఆనందోత్స వాలతో జరుపుకున్నారు. సుదూరప్రాంతాల నుంచి సోదరిలు వచ్చి సోదరులకు రాఖీలు కట్టి తమ ఆప్యాయత, ప్రేమానురాగాలను తెలిపారు. అన్నలకు చెల్లెల్లు రాఖీలు కట్టి ఆశీస్సు లు అందుకున్నారు. ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావుకు తన సోదరిలతో పాటు మహిళలు పెద్దఎత్తున తరలివచ్చి రాఖీలు కట్టారు. మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్‌పార్టీ నాయకులు పాయం వెంకటేశ్వర్లుకు తన సోదరిలు రాఖీలు కట్టి ఆశీస్సు లు అందుకున్నారు. మణుగూరు తహశీల్దార్ రాఘవరెడ్డికి మున్సిపాలిటీ సిబ్బంది, భద్రాచలం నియోజకవర్గం బీఆర్ఎస్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం వెంకట్రావుకు మహిళలు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వవిప్ రేగా కాంతారావు సతీమణి సుధారాణి మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్‌పార్టీ నాయకులకు, ప్రజాప్రతినిధులకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు.



# జాన్సన్‌కిడ్స్‌లో ఘనంగా రాఖీపౌర్ణమి వేడుకలు

ఖమ్మం విద్యావిభాగం, ప్రభాతవార్త జాన్సన్ కిడ్స్ పాఠశాలలో గరువారం రక్షాబందన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు తమ తోటి తరగితి విద్యార్థులకు రాఖీలు కట్టి మిఠాయిలు తినిపించారు. రక్షబందన్ ఉత్స వంతో పాఠశాలలో ఆనందోత్స వాలు వెల్లివిరిసాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సౌభాగ్య మాట్లాడుతూ.. సోదర ప్రేమకు రాఖీలు ప్రతీకగా నిలుస్తున్నాయని తెలిపారు. పండగల్లో రక్షబందన్‌కి ప్రముఖ స్థానం ఉందన్నారు. సోదరీ సోదరుల మధ్య దృడమైన విశ్వాసాన్ని నింపుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# తుమ్మలను కలిసిన నేలకొండపల్లి బిఆర్ఎస్ నేతలు

నేలకొండపల్లి, ఆగస్టు 31 ప్రభాతవార్తః మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును గురువారం గండుగులపల్లిలోని ఆయన నివాసం నందు నేలకొండపల్లి మండలంలోని బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు, తుమ్మల అనుచరులు వెళ్ళి కలిసారు. తుమ్మల వెంటే తాము ఉంటామని, పాలేరు నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే తుమ్మల తోనే సాధ్యమని, తుమ్మల ఏనిర్ణయం తీసుకున్నా తాము వెన్నంటే ఉంటామని వారు మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండలంకు చెందిన బిఆర్ఎస్ నాయకులు, తుమ్మల అనుచరులు వెన్నపూసల సీతారాములు, శాఖమూరి రమేష్, కడియాల శ్రీనివాసరావు, ముత్తినేని వీరయ్య, గూడవల్లి రామబ్రహ్మం, దగ్గుల అంజిరెడ్డి, మైసా



శంకర్, గుడిపాటి ముక్కంటి, కొమ్మూరి నరేష్, కోనేరు కిశోర్, లక్కం ఏడుకొండలు, మహేష్, వేగినాటి లక్ష్మినర్స య్య, నర్రా పూర్ణ, మంకెన వెంకటేశ్వరరావు, కోటేశ్వరరావు, బాలాజీ. యడవల్లి సైదులు, సాగి నగేష్ తదితరులు పాల్గొన్నారు.



# రేపు ప్రియదర్శినిలో జాబ్‌మేళా

కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఆగస్టు 31 - ప్రభాతవార్త: పట్టణంలోని బస్టాండ్ సెంటర్‌లో ఉన్న ప్రియదర్శిని డిగ్రీ, పీజీ కళాశాలలో శనివారం మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాబ్:మేళా నిర్వహించనున్నట్లు కళాశాల కరస్పాండెంట్ కాటేపలిలన నవీన్‌బాబు తెలిపారు. ఈ సందర్భంగా జాబ్‌మేళా బ్రోచరన్‌ను గురువారం కళాశాలలో జిల్లా ఉపాధి కల్పన అధికారిణి విజేత చేతుల మీదుగా ఆవిస్కరింపజేశారు. అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, జాబ్‌మేళాకు సకాలంలో హాజరుకావాలని కోరారు. డైరెక్టర్ రామనేని చలపతిరావు, ప్రిన్సిపాల్ నయీంపాషా, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

# సీపీఐ కార్యాలయంలో రాఖీ వేడుకలు

కొత్తగూడెం, ఆగస్టు 31 - ప్రభాతవార్త:



జిల్లాకేంద్రంలోని స్థానిక సీపీఐ శేషగిరిభవన్ కార్యాలయంలో రాఖీ వేడుకలు గురువారం జరిగాయి. అనుబంధాల పండుగ రాఖీ అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. భారత జాతీయ మహిళా సమాఖ్య, అంగన్‌వాడీ వర్కర్ల యూనియన్ మధ్యాహ్న భోజన వర్కర్ల యూనియన్ నాయకులు ఆయనకు రాఖీలు కట్టారు. పండుగ విశిష్టను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో వై.శ్రీనివాస్‌రెడ్డి, గోనె సురేష్, రత్నకుమారి, గోనె మణి, సత్తెనపల్లి విజయలక్ష్మి, ధనలక్ష్మి, మద్దెల విజయలక్ష్మి, పుట్టి భాగ్యలక్ష్మి, షమీం, జ్యోతి, రమ పాల్గొన్నారు.

# పేదింటి ఆడపిల్లలకు పెద్దన్న సీఎం కేసీఆర్ : వనమా

కొత్తగూడెం, ఆగస్టు 31 - ప్రభాతవార్త:



పేదింటి ఆడపిల్లలకు పెద్దన్న సీఎం కేసీఆర్ అని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అభివర్ణించారు. రాఖీ పండుగ సందర్భంగా స్థానిక క్యాంపు కార్యాలయంలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్, సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను ఆయన అందజేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే రోల్ మోడల్‌గా నిలుస్తున్నాయన్నారు. చుంచుపల్లి, కొత్తగూడెం మున్సిపాలిటీకి సంబంధించి సుమారు రూ.60 లక్షలు విలువైన చెక్కులను స్వయంగా ఆయన అందించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, చుంచుపల్లి ఎంపీపీ బదావత్ శాంతి, తహసీల్దార్ పుల్లయ్య, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# మణుగూరు ఏరియాలో పర్యటించిన జీఎం(మార్కెటింగ్) దేవేందర్

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 31 ః



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో జీఎం(మార్కెటింగ్) దేవేందర్ గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో బొగ్గుకు డిమాండ్ బాగాఉందని, నాణ్యతతో కూడిన బొగ్గు ఉత్పత్తిని అందించేందుకు అందరూ సమిష్టిగా కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీజీఎం(మార్కెటింగ్) టి.శ్రీనివాస్, మణుగూరు ఓసీ పీవో బి.శ్రీనివాసచారి, ప్రాజెక్టు మేనేజర్ బి.రాజేశ్వరరావు, సేఫ్టీ ఆఫీసర్ భాస్కర్, డీజీఎం నర్సింహస్వామి, వెల్ఫేర్ ఆఫీసర్ అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

# వాగ్ధానాలు అమలులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

**-కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి**

*జనగామ టౌన్, ఆగస్టు 31, ప్రభాతవార్త:*

ఎన్నికలప్పుడు ప్రజలకు ఇచ్చిన వాగ్ధానాలను అమలు చేయడంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలోని బీఆర్‌ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమయ్యాయని జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో విమర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన వాగ్ధానాలను అమలుచేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు చిత్తశుద్ధితో అమలు చేయించడంలో కాంగ్రెస్‌పార్టీకి ఎవరు సాటిరారని, అందులో భాగంగానే ఇటీవల కర్నాటకలో జరిగిన ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చి మాట నిలుపుకున్న ప్రభుత్వం సిద్ధరామయ్య ప్రభుత్వం అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహలక్ష్మీ, రాష్ట్ర ఖజానాపై రూ.40వేల కోట్ల భారం పడినా ఇచ్చిన మాట ప్రకారం అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది అన్నారు.



తెలంగాణలో ఇప్పటివరకు బీఆర్‌ఎస్ పార్టీ 99హామీలు ఇచ్చి కేవలం 9హామీలు మాత్రమే నెరవేర్చిందని, మోసం, మాయమాటలతో నిత్యం తెలంగాణ ప్రజలను నయవంచనకు గురిచేసిన ఘనత కేసీఆర్‌కు దక్కుతుందని, స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీగా కాంగ్రెస్ పార్టీ అనేక రంగాల్లో అభివృద్ధిని సాధించి దేశాన్ని ప్రగతికి వైపు నడిపించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాలదేనని, ఐతే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నాడు కాంగ్రెస్ ప్రభుత్వాలు స్థాపించిన పబ్లిక్ రంగ సంస్థలను మోడీ ప్రభుత్వం అంగట్లో సరుకుల్లాగా అమ్ముకుంది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. రాష్ట్రంలోని బీఆర్‌ఎస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమంలో ప్రజలకు ఇచ్చిన వాగ్ధానాలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, ఆనాడు పేద ప్రజలకు భూములు ఇస్తే నేడు బీఆర్‌ఎస్ ప్రభుత్వం వాటిని గుంజుకుంటుందని, నిధులు, నీళ్ళ, నియామకాల పేరుతో ఏర్పడ్డ ధనిక తెలంగాణను అప్పుల తెలంగాణగా మార్చిన ఘనత కేసీఆర్‌దేనని, రానున్న ఎన్నికల్లో కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని బీఆర్‌ఎస్ ప్రభుత్వాలకు బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు.

# సమాజంలో ఉన్న రోగాలకు వైద్యం చేస్తా

**బీజేపి నాయకుడు డా.పి కాళీప్రసాద్**

**పరకాల నియోజక వర్గంలో బీజేపి పుంజుకుంటుంది**

**మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి**

*నడికూడ,ప్రభాతవార్త:*



ఇక నుండి సమాజంలో ఉన్న రోగాలకు వైద్యం చేస్తానని అందుకు రాజకీయాలే మార్గమని ప్రత్యక్ష రాజకీయాలలోకి వచ్చానని ఇందుకు బీజేపి పార్టీని ఎంచుకొని బీజేపిలో చేరానని ప్రముఖ వైద్యుడు డా.పగడాల కాళీప్రసాద్ అన్నారు.ఈ నెల 27 వ తేదీనాడు బీజేపి ఖమ్మం సభలో అమిత్‌షా సమక్షంలో బీజేపిలో చేరిన వరంగల్‌లోని ప్రముఖ వైద్యుడు పగడాల కాళీప్రసాద్ హన్మకొండ జిల్లా పరకాల నియోజక వర్గం నడికూడ మండలంలోని వెంకటేశ్వర్లపల్లి గ్రామంలోని అభయాంజనేయ స్వామి ఆలయంలో స్వామి ఆశీస్సులు తీసుకున్నారు.అనంతరం విలేకరుల సమావేశంలో కాళీప్రసాద్ మాట్లాడుతూ పుట్టి పెరిగిన పరకాల నియోజక వర్గంలో ఎముకల డాక్టర్‌గా పరకాల ప్రజలకు సేవలు అందించానని సేవలను మరింత విస్తృతం చేసేందుకు ప్రత్యక్ష రాజకీయాలలోకి వచ్చానని అందుకు ప్రజా సమస్యలను తీరుస్తూ,అభివృద్దికి పాటుపడుతున్న బీజేపి పార్టీని ఎంచుకొని ఖమ్మం సభలో అమిత్‌షా సమక్షంలో బీజేపిలో చేరడం జరిగిందని అన్నారు.ఇందులో కుటుంబ పాలన ఉండదని దీనికి ఉదాహరణ ప్రధాని నరేంద్రమోడీ అన్నారు.రాష్టంలోని ప్రజలను కేసీఆర్ ఓటు యంత్రంగా చూస్తున్నారని ప్రజలను పక్కన పెట్టారని అన్నారు.దేని కోసం తెలంగాణ కోసం తెలంగాణ సాదించుకున్నామో ఇపుడు ఆ తెలంగాణ లేదన్నారు.బీజేపి కార్యకర్తలు బీజేపి జెండా నీడలో ఉండాలని కార్యకర్తలకు నా యొక్క సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు.మంచి అయినా చెడయినా మీతోనే ఉంటానని ఒక సామాన్య కార్యకర్తగా బీజేపి గెలుపుకు కృషి చేస్తానని పరకాలలో కాశాయ జెండా ఎగరడం ఖాయమన్నారు.ఇందులో భాగంగా వెంకటేశ్వర్లపల్లి గ్రామంలో ఇతర పార్టీ నుండి కాళీప్రసాద్ ఆద్వర్యంలో పలువురు బీజేపిలో చేరారు.

**మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి మాట్లాడుతూ..:**

ఇందులో భాగంగా మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి మాట్లాడుతూ పరకాల నియోజక వర్గంలో బీజేపి పుంజుకుంటుందని ఖమ్మం భారీ సభలో 2500 మంది బీజేపిలో చేరారన్నారు.ప్రముఖ వైద్యుడు కాళీప్రసాద్ బీజేపి చేరడం పరకాలలో నూతన ఉత్సాహం వచ్చిందన్నారు.నియోజకవర్గంలోనే 1 వ నెంబరు బూతు గ్రామం వెంకటేశ్వర్లపల్లి నుండే పలువురు నాయకులు విజయం సాదించారని అందుకే ఈ గ్రామం మీద అంత నమ్మకం ఉందని గ్రామంలోని శ్రీరామ భక్తాంజనేయ స్వామి ఆశీస్సులు తీసుకోవడం జరిగిందన్నారు.ఈ గ్రామం నుండి బీజేపికి అత్యధిక మెజారిటి వస్తుందని అన్నారు.రెండు సార్లు గెలిచిన బీఆర్‌ఎస్ పార్టీ అనేక హామీలు ఇచ్చారని అందులో ఏ ఒక్కటి నెరవేర్చలేదని అన్నారు.రాష్టంలో కాంగ్రెస్,బీఆర్‌ఎస్ ఒక్కటేనన్నారు.ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి ప్రతిపక్షాలు బయట ఉంటే మొరుగుతాయని శాలువా కప్పి పార్టీలో చేర్చుకున్నామనడం సిగ్గుచేటని అన్నారు.ఈ సారి ఎంత ఖర్చు పెట్టినా బీఆర్‌ఎస్‌కు ఓటేసే పరిస్థితుల్లో ప్రజలు లేరని అన్నారు.దీనికి నిదర్శనం హుజురాబాద్ ఉప ఎన్నికలే అన్నారు.బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు బొంద పెట్టి ప్రజల సంక్షేమానికి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టే బీజేపి పార్టీకి పట్టం కడతారని పరకాలలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఎంత ఖర్చు చేసినా పరకాలలో ఎగిరేది బీజేపి జెండానేనని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# నగదు సొమ్మును అందించిన పోలీసులు

*గార్ల, ఆగష్టు31 ప్రభాతవార్త:*



పోగొట్టుకున్న నగదును తిరిగి బాధితుడికి పోలీసులు అందించిన సంఘటన మండలంలో జరిగింది. ఎస్సై బాణోత్ వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధి కొత్తపోచారం గ్రామంలో నగదు సొమ్ము దొరికిందని యువకులు స్థానిక పోలీస్‌స్టేషన్ అందించి నిజాయితిని చాటుకున్నారు. ఈక్రమంలో విచారణ చేయగా అదే గ్రామానికి చెందిన పసుపులేటి భిక్షమయ్య ఈనెల17 సాయంత్రం 9వేల నగదును పోగొట్టుకున్నట్లు తెలిసిందని అట్టి నగదును గురువారం స్థానికి పోలీస్‌స్టేషన్‌లో సంబందిత వ్యక్తికి అందజేయడం జరిగింది. దొరికిన నగదును తనదగ్గరనే ఉంచుకోకుండా పోగొట్టుకున్న వ్యక్తి ఎటువంటి అత్యవసర పరిస్థితుల్లో ఉండవచ్చని మానవత్వంగా ఆలోచించి నిజాయితీగా పోలీస్‌స్టేషన్‌లో అందించిన యువకులను ఈసందర్భంగా అభినందించారు.

## పాలకుర్తి వార్త

# పంచగుళ్ల ఆలయంలో నూలు పౌర్ణమి వేడుకలు

*పాలకుర్తి, ఆగస్టు 31, ప్రభాతవార్త:*



రాఖీ పౌర్ణమి సందర్భంగా గురువారం మండలకేంద్రంలోని గుడివాడ చౌరస్తాలోని పంచగుళ్ల దేవాలయంలో పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పద్మశాలీలు నూలు పౌర్ణమిని ఘనంగా భక్తిశ్రద్దలతో జరుపుకున్నారు. పంచగుళ్ల ఆలయంలో శ్రీభక్త మార్కండేయ స్వామి వారికి అర్చకులు గంగు రఘుశర్మ పంచామృతాభిషేకం, గణపతి హోమం, యజ్ఞోపవిత ధారణ జరిపారు. అనంతరం పద్మశాలి కులపెద్దలు, కులస్తులు జంజం, యజ్ఞోపవితాదారణ చేసి గాయత్రి మంత్రం ఉచ్చరించి భక్తిశ్రద్దలతో ధరించారు. నూలుపోగు ఉద్భవించిన పవిత్రమైన రోజు నేడు నూలు పౌర్ణమి, రక్షాబంధన్‌ను పట్టణ పద్మశాలీలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి పట్టణ పద్మశాలిసంఘం అధ్యక్షుడు చిలుకమారి వెంకటేశ్వర్లు, కులపెద్దలు కాటబత్తిని రమేష్, చిలుకమారి ఉప్పలయ్య,చిలుకమారి సోమేశ్వర్, తెలంగాణ పద్మశాలి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మేడారపు సుధాకర్, కూరపాటి సుదర్శన్, వైట్ల పుండరీకుడు, కాటబత్తిని సోమేశ్వర్, భారత వెంకన్న, వన్నాల ధనుంజయ, చిలుకమారి శివ, మేడారపు రామస్వామి, సోమనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రక్షాబంధన్

*గార్ల, ఆగష్టు31 ప్రభాతవార్త:*



అన్నా, చెల్లెళ్ళ, అక్క తమ్ముళ్ల అనురాగ బంధాలు, రక్త సంబంధంతో పాటు ఆత్మీయ అనుబంధం గల అక్కా చెల్లెలు, తమ సహోదరులకు వారి హృదయాల్లో ఉన్న ప్రేమకు గుర్తుగా జీవితకాలం ధైర్యాన్ని, సంతోషాలను అందించి తోడుగా ఉండాలని రాఖీపట్టీలను కట్టి అనుబంధాలను రెటి ంపు చేసేలా గురువారం మండలంలో రక్షాబంధన్‌ను అత్యంత సంబరాలతో ఘనంగా జరుపుకున్నారు. నడుస్తున్న కంప్యూటర్ జనరేషన్‌లో, తీరిక లేక దూరమవుతున్న తోబుట్టు సంబందాలు రాఖీపట్టీలతో తీరిక చేసుకోవడంతో దగ్గరవుతాన్నాయి, గ్రామాలలో ఈసందడి మరింతగా కనబడుతుంది. రెండు రోజులు ముందుగా పుట్టింటికి, సోదరుడి ఇంటికి వెళ్ళాలని అతృత, మహిళలు తెల్లవారు జామునే లేచి తలంటు స్నానాలు ఆచరించి ఇంట్లో ప్రత్యేక పూజలు నిర్వహించి కొండంత అండగా ఉండే అన్నలకు, తమ్ములకు రాఖీలను కట్టి సంతోషాలతో పాటు కష్టాలలో వెన్నంటి ఉండాలని రక్షగా రాఖీపట్టీని కట్టి హారతి అందించి, స్వీట్లు తినిపించండం జరిగింది. సోదరులు తన తోబుట్టువుకు కానుకలు అందించి ఎల్లవేళలో వెన్నంటి ఉంటానని ధైర్యాన్ని మనుసునిండ అందించడంతో అంతా ఇంట్లో సందడి సంబురాలు చేసారు. మండలంలోని అన్ని గ్రామాలలోని ప్రతి ఇంటా ఆడపడుచులు పుట్టింట సందడితో గ్రామాలు కళకళలాడాయి. తోబుట్టువులతో పాటు ఆత్మీయులు కూడ సోదర భావంతో రాఖీలు కట్టి ఆత్మీయతను పంచుకొని కుటుంబ సంబందాలను పెంచుకున్నారు. జడ్పిటిసి జాటోత్ ఝాన్సిలక్ష్మీ, ఎంపిపి మూడ్ శివాజీ, సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, వైస్ఎంపిపి కట్టెబోయిన శ్రీనివాస్, బిఆర్ఎస్ మండల అద్యక్షులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, ఎంపిటిసీలు, సర్పంచ్‌లు, వివిధ పార్టీల నేతలు మండల ప్రజలకు రాఖీ శుభాకాంక్షలు తెలిపారు. రాఖీ సందర్భంగా రెండు రోజులు మండల కేంద్రంలో వ్యాపార దుకాణాలు మహిళలతో కిటకిటలాడాయి.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# జీఎంకు వినతి పత్రం అందజేసిన ఐఎన్‌టియుసి

*కోల్‌బెల్ట్, ఆగస్టు 31, ప్రభాతవార్త*

సింగరేణి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఐఎన్‌టియుసి భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ జోగ బుచ్చయ్య ఆద్వర్యంలో నాయకులు సింగరేణి జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జోగ బుచ్చయ్య మాట్లాడుతూ 11వ వేజ్‌బోర్డు పరిష్కారం జరిగి నాలుగు మాసాలుగా గడుస్తున్నా కార్మికులకు రావల్సిన 23 మాసాల ఏరియర్స్‌ను సింగరేణి యాజమాన్యం చెల్లించటంలో జాప్యం చేస్తుందని, తక్షనమే కార్మికులకు అందజేయాలని కోరారు. గత ఆర్థిక సంవత్సరంలో సింగరేణి సంస్థ ఆర్జించిన లాభాల్లో కార్మికులకు 35 శాతం వాటాను పంచాలని కోరారు. సింగరేణి ఆస్పత్రిలో డెంటల్, జనరల్ ఫిజిషియన్, చెస్ట్ ఫిజిషియన్‌లను నియమించాలని డిమాండ్ చేశారు. గనుల వద్ద కార్మికులు వారి వస్తువులను భద్ర పరచటం కోసం పెట్టేలను ఏర్పాటు చేయాలని, ఓసీపీ 02లో సింగరేణి కార్మికులతో బొగ్గు ఉత్పత్తి చేపట్టాలని, ప్రవేట్ వారికి అప్పగించరాదని కోరారు. సింగరేణి కార్మికుల నుండి వసూలు చేసిన డబ్బులను మోరంచపల్లి, వెంకటేశ్వరపల్లి, కొండాయి, మల్యాల బాధిత కుటుంబాలకు పంపిణీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పసునూటి రాజేందర్, సంది జనార్ధన్, రాంబాబు, నాగరాజు, రంజిత్, వీరకుమార్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## గొర్లవీడులో శివలింగాల తయారీ

*భూపాలపల్లి రూరల్, ఆగస్టు 31, ప్రభాతవార్త*



భూపాలపల్లి మండలంలోని గొర్లవీడు గ్రామంలో ఆర్యవైశ్య సంఘం ఆద్వర్యంలో శివలింగాలను మహిళలు తయారు చేస్తున్నారు. సుప్రసిద్ధ ఆధ్యాత్మిక పుణ్య క్షేత్రమైన కాశీ విశ్వేశ్వరుని సన్నిధిలో కార్తీక మాసం నందు మంగళవారం జరగనున్న కోటి లింగార్చనలో భాగంగా తయారు చేసిన శివ లింగాలను పంపించటం కోసం తయారు చేయటం జరుగుతుందని శివనాత్రి శ్రీనివాస్ తెలిపారు. మట్టితో శివ లింగాలను ఆర్య వైశ్య సంఘంకు చెందిన మహిళలు, సంఘ సభ్యులు తయారు చేస్తున్నారు. వాటిని తయారు చేయటం ద్వారా మన పూర్వ జన్మ సుకృతంగా భావించి శివనామ సంకీర్తన ఆలపిస్తూ పది వేల శివ లింగాలను తయారు చేయటం జరుగుతున్నది. ఈ కార్యక్రమంలో సిరుప లక్ష్మినారాయణ, సిరుప రమేష్, శ్రీధర్, నర్సిన సతీష్, నూనే హరిబాబు, తోట వెంకటేశ్వర్లు, అయిత రవీందర్, తోడుపునూరి వెంకటేష్, నీలం సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## నియోజక వర్గంలో బీసీల దౌర్భాగ్య స్థితి

*భూపాలపల్లి, ఆగస్టు 31, ప్రభాతవార్త*



భూపాలపల్లి నియోజక వర్గంలో బీసీలకు రాజకీయ పార్టీలు అవమానం చేస్తున్నాయని జయశంకర్ భూపాలపల్లి జిల్లా బీసీ సంక్షేమ సంఘం అద్యక్షుడు శేఖర్‌నానీ ఆవేదన వ్యక్తం చేశారు. దమాషా లెక్కల ప్రకారం నియోజక వర్గంలో 55 శాతంకు పైగా బీసీలు ఉండగా బిఆర్ఎస్, కాంగ్రేస్, బీజేపి పార్టీలు ఓట్ల కోసం మాత్రమే వాడుకుంటున్నారని ఆరోపించారు. అత్యధికంగా ఉన్న బీసీలకు ఎన్నికల్లో పోటీ చేసేందుకు అవకాశం కల్పించకుండా ఎన్నికల్లో మాత్రం ఓట్లను వేయాలని కోరుతున్నారని అన్నారు. నియోజక వర్గంలో ఉన్నత వర్గాల వారు మాత్రమే అధికారం చెలాయిస్తున్నారని, బీసీలను అణగతొక్కుతున్నారని, బీసీలను రానున్న ఎన్నికల్లో గుర్తించక పోతే వారికి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

## విజయమ్మను కలసిన అప్పం కిషన్

*భూపాలపల్లి, ఆగస్టు 31, ప్రభాతవార్త*



రాఖీ పండుగ సందర్భంగా హైదరాబాద్‌లోని లోటస్ పాండ్‌లో దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సతీమణి విజయమ్మను కలిసారు. ఈ సందర్భంగా విజయమ్మ అప్పం కిషన్‌కు రాఖీ కట్టి శుభాకాంక్షలు కట్టి ఆశీస్సులు తెలిపారు. తనకి ఎల్లప్పుడు రాజశేఖర్‌రెడ్డి కుటుంబంతో ఉంటామని, రాజకీయాలు శాశ్వతం కాదని కిషన్ వెల్లడించారు.

## ఎంఎల్ఎకు రాఖీ కట్టిన బిఆర్ఎస్ నాయకురాల్లు

*భూపాలపల్లి, ఆగస్టు 31, ప్రభాతవార్త*

భూపాలపల్లి ఎంఎల్ఎ క్యాంపు కార్యాలయంలో గురువారం ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డికి రాఖీ పర్వదినం సందర్భంగా బిఆర్ఎస్‌కు చెందిన నాయకురాల్లు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించటం ఖాయమని వారు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మాదాసు తిరుపతమ్మ, వాసాల స్వప్న, బోడ పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జంజ్యధారణ కార్యక్రమం

*భూపాలపల్లి, ఆగస్టు 31, ప్రభాతవార్త*



భూపాలపల్లి పట్టణంలో రక్తాభందన్ కార్యక్రమంలో పలువురు పద్మశాలీ కులబాందవులు సామూహిక జంజ్యధారణ కార్యక్రమంను నిర్వహించారు. పట్టణంలోని 1000 క్వార్టర్స్‌లో శ్రీ భార్గవ పద్మశాలీ వెల్పేర్ అసోసియేషన్ అద్యక్షుడు మాటేటీ శ్రీనివాస్, సుభాస్ కాలనీ పద్మశాలీ పరపతి సంఘం అద్యక్షుడు దుబాసి రాజయ్య, కూచన కిషన్ ప్రసాద్, క్రిష్ణకాలనీ పరపతి సంఘం అద్యక్షులు భాగవతం బిక్షపతి ఆద్వర్యంలో జంజ్యధారణ కార్యక్రమం నిర్వహించిన అనంతరం రక్షా భందన్ కార్యక్రమంలో పలువురు కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పట్టణంలో ఘనంగా రక్షాభందన్ కార్యక్రమం

*భూపాలపల్లి, ఆగస్టు 31, ప్రభాతవార్త*



పవిత్ర రక్షాభందన్ కార్యక్రమంను పట్టణంలో పలువురు ఘనంగా అత్యంత వైభవంగా నిర్వహించుకున్నారు. ప్రేమానురాగాలకు ప్రతీక అయిన ఈ రక్షాభందన్ కార్యక్రమంలో చెల్లెలు, అక్కలు తమ తోబుట్టువులకు రాఖీ కట్టి తమ ప్రేమానురాగాలను చాటుకున్నారు. రక్షాభందన్ పర్వదినం సందర్భంగా పట్టణంలోని రాఖీలు విక్రయించే దుకాణాలు కిక్కిరిసిపోయాయి. ఈ పండుగను హిందూ సాంప్రదాయ పద్ధతిలో ఘనంగా నిర్వహించుకోవటం జరిగింది. రక్షాభందన్ అనేది జీవిత గందరగోళంలో కూడా తోబుట్టువుల మద్య బందం స్థిరంగా ఉంటుందని గుర్తు చేస్తుంది. మన కుటుంబమే మన జీవితాలకు మూలస్తంబం, మన బందం మరింత దృడంగా మరింత విలువైనదిగా పెరగాలని ఆకాంక్షిస్తూ పండగను జరపుకున్నారు.



## వజ్రోత్సవ ముగింపు వేడుకలకు బయల్దేరిన ప్రజాప్రతినిధులు

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*



స్వతంత్ర భారత వజ్రోత్సవాల ముగింపు వేడుకలు నేడు హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్క్షన్ సెంటర్(హెచ్ఐసిసి) మాదాపూర్ హైదరాబాద్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ఆధ్వర్యంలో నిర్వహించబడే వేడుకలకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుండి జిల్లాలో జడ్పీటీసీలు, ఎంపిపిలు, జిల్లా పరిషత్ వైస్ ఛైర్‌ఫర్సన్ శోభారాణీ బస్సులో బయలుదేరి వెళ్లారు. ఈకార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జడ్పీ ఛైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్ జెండా ఊపి ప్రారంభించారు. ఈకార్యక్రమంలో జడ్పీ సిఈఓ విజయలక్ష్మి, భూపాలపల్లి, రేగొండ ఎంపిడిఓలు, జిల్లా పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మెచ్చాకు రాఖీలు కట్టిన సీతారాంపురం మహిళలు

*ములకలపల్లి, ఆగస్టు 31 ప్రభాతవార్త :*

రాఖీ పౌర్ణమి సందర్భంగా మండల పరిధిలోని సీతారాంపురం గ్రామానికి చెందిన మహిళలు ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావుకు రాఖీలు కట్టి తమ అభిమానం, అనురాగాన్ని చాటుకున్నారు. దమ్మపేట మండలం తాటి సుబ్బన్నగూడెంలోని ఎమ్మెల్యే మెచ్చా నివాసానికి వెళ్లి సీతారాంపురం మహిళలు రాఖీలు కట్టారు. అదేవిధంగా మండలవ్యాప్తంగా గ్రామాల్లో అన్నదమ్ములకు అక్కలు, చెల్లెళ్లు రాఖీలు కట్టి సోదర ప్రేమను చాటుకున్నారు. దీంతో మండలంలో రాఖీ పండుగ సందడి కనిపించింది.

## పోలీస్ అధికారులకు రాఖీలు కట్టిన వీహెచ్‌పీ కార్యకర్తలు

*పాల్వంచ, ఆగస్టు 31 - ప్రభాతవార్త:*

జిల్లాలోని పాల్వంచ పట్టనంలో గురువారం రక్షాబంధన్ సందర్భంగా పాల్వంచ విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో కార్యకర్తలు పాల్వంచ పట్టణంలో ఉన్నటువంటి డీఎస్పీ వెంకటేశ్వర్లు, సీఐ రాజ్‌కుమార్, ఎస్సై రాము, పోలీస్ సిబ్బందికి రాఖీలు కట్టారు. నీవు నాకు రక్షా... నేను నీకు రక్షా... మనిద్దరం దేశానికి ధర్మానికి రక్ష అనే నినాదంతో రక్షాలు కట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో వీహెచ్‌పీ ఖమ్మం విభాగ్ సంఘటన కార్యదర్శి గడిదేశి వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షుడు కోమటినేని నాగమణి, జిల్లా కార్యదర్శి గంగాధరి సీత, జిల్లా ధర్మాచార్య సంపర్క్ ప్రముఖ్ వింజమూరి మురళీకృష్ణమాచార్యులు, భూక్యా మోహన్, తోట లక్ష్మీ, జైన్ కుమార్‌లు ఉన్నారు.

# మానుకోటలో ఘనంగా రాఖీ వేడుకలు

**- కలెక్టర్‌కు రాఖీ కట్టిన మున్సిపల్ కమీషనర్ ప్రసన్నరాణి**

*మహబూబాబాద్, ఆగస్టు31, ప్రభాతవార్త*

మహబూబాబాద్ జిల్లాలో రాఖీ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ భవనంలో మహిళ శిశుసంక్షేమశాఖ ఆధ్వర్యంలో రాఖీ పండుగను నిర్వహించారు. జిల్లా కలెక్టర్ శశాంకకు మున్సిపల్ కమీషనర్ ప్రసన్నరాణి రాఖీ కట్టి అన్నచెల్లెల అనుబంధాన్ని చాటారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డేవిడ్, ఇతర జిల్లా అధికారులకు జిల్లాకు చెందిన మహిళ అధికారిణిలు రాఖీలు కట్టి స్వీట్లు తినిపించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. మహిళలకు రక్షణగా నిలువాలనే గొప్ప ఉద్దేశ్యంతో రాఖీ



పండుగ ఏర్పాటు చేయడం జరిగిందని తద్వారా అన్నాచెల్లెల బంధంతో తొడబుట్టిన రుణం తీర్చుకునే అవకాశం కలుగుతుందన్నారు. దీంతో సమాజ సంస్కృతి సాంప్రదాయాలతో విలసిల్లుతుందన్నారు. కుల,మతాలకు అతీతంగా రాఖీ పర్వదినాన్ని జరుపుకోవడం గొప్ప విషయం అని ఇది ఎంతో ఆనందదాయకమన్నారు. కుటుంబ సభ్యులందరు ఒక్కదగ్గరకు చేరుకోవడంతో పండుగవాతావరణం నెలకొందన్నారు. ఈ కార్యక్రమంలో బాలల పరిరక్షణ కమిటీ చైర్మన్ నాగవాణి, మహిళ శిశుసంక్షేమ అధికారి హైమావతి, వ్యవసాయ శాఖ అధికారి ఛత్రునాయక్, ఉద్యానవన అధికారి సూర్యనారాయణ, ఉపాధికల్పన అధికారి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పాలసీదారులే మా దేవుళ్లు-నేటి నుండి జీవితభీమా వారోత్సవాలు

**-సీనియర్ బ్రాంచ్ మేనేజర్ వెంకటేశ్వర్లు**

*మహబూబాబాద్, ఆగస్టు31, ప్రభాతవార్త*

పాలసీదారులే మా దేవుళ్లు అని మహబూబాబాద్ బ్రాంచ్ సీనియర్ బ్రాంచ్ మేనేజర్ వెంకటేశ్వర్లు తెలిపారు. భారతీయ జీవిత భీమా సంస్థ 66సంవత్సరాలు పూర్తిచేసుకొని 67వ సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా నేటి నుండి ఏడురోజుల పాటు మహబూబాబాద్ జీవితభీమా సంస్థ కార్యాలయంలో వారోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యాలయానికి వచ్చిన మొదటి పాలసీదారునితో జ్యోతి ప్రజ్వలన చేయడం విశేషం. గురువారం ఆయన మాట్లాడుతూ.. 1956లో 240కంపెనీల అన్నింటినిక కలిపి ఆనాటి కేంద్ర ప్రభుత్వం జాతీయం చేయడం జరిగిందని అదే జీవితభీమా సంస్థగా ఏర్పడింది. చిన్నమొత్తంలో పెట్టుబడి పెట్టి ఇప్పుడు కోన్ని లక్షల కోట్ల వ్యాపారం జరుగుతుందన్నారు. పాలసీదారునికి ప్రతి రూపాయి కూడా లెక్కచెప్పడం జరుగుతుందని, దీనంతటికి కారణం జీవితభీమాపై ప్రజల్లో ఉన్న నమ్మకం. ఆనాటి నుండి పుట్టగోడుగుల్లా పుట్టుకొచ్చిన ఎన్నో ప్రైవేట్ కంపెనీలు జీవితభీమా సంస్థతో పోటిపడలేకపోయాయని అన్నారు. ఆయా కంపెనీలతో పోల్చుకుంటే జీవితభీమాసంస్థలో క్లైమ్‌లు ఎక్కువగా చెల్లించడం జరుగుతుందన్నారు. తద్వారా ప్రజలకు నమ్మకం ఏర్పడిందని దీంతో వ్యాపారం లక్షల కోట్లకు



పెరిగిపోయిందన్నారు. పాలసీదారులు, ఎజెంట్ మిత్రులు, కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది వారోత్సవాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## అన్నాచెల్లల అనురాగానికి ప్రతీక రాఖి

*మరిపెడ, ఆగస్టు31, ప్రభాతవార్త*

శ్రావణ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని మరిపెడ మున్సిపాలిటి కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలోని ప్రజలు గురువారం రాఖి పౌర్ణమి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు. అన్నాచెల్లెలు, అక్కాతమ్ముళ్ల అప్యాయతా అనురాగాలకు గుర్తుగా కుల,మత, వర్గ ప్రాంతాలకు అతీతంగా నిలిచే రాఖి పండుగను చిన్నాపెద్ద తేడా లేకుండా ఉత్సాహంగా జరుపుకున్నారు. నీకు నేను రక్ష - నాకు నువ్వు రక్ష మనమిద్దరం కుటుంబానికి, దేశానికి రక్ష అంటూ సొదరి సొదరిమణులు రాఖిలు కట్టుకొని ఒకరికొకరు స్వీట్లు తినిపించుకున్నారు. కొందరు అక్కాచెల్లెళ్లు తమ అన్నదమ్ములకు ఏకంగా హెల్మెట్‌లను బహుమానంగా ఇచ్చి క్షేమంగా ఉండాలని, కుటుంబానికి రక్షణగా ఉండాలని కోరుకున్నారు. ఉదయం నుండి ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేక అర్చనలు నిర్వహించారు. భక్తులు దేవతామూర్తులను దర్శించుకొని తరించారు. రాఖీ పండుగ సందర్భంగా మున్సిపాలిటి కేంద్రంలోని వస్త్ర, స్వీట్ దుకాణాలు



కిటకిటలాడాయి. ప్రధాన కూడళ్లలో మహిళలు బస్సుల కోసం గంటలతరబడి వేచిచూశారు. బంధాలు అనుబంధాలు కనుమరుగవుతున్న ఈ రోజుల్లో రక్షాబంధన్ కుటుంబాలన్నింటిని ఒకచోట చేర్చి మమతలు పంచుకునేలా చేస్తుంది. వచ్చిపోయే బంధువులతో కుటుంబాలలో ఒక పండుగ వాతావరణం నెలకొంది.

# ఓటర్లు తమ ఓటును పరిశీలించుకోవాలి

*మహబూబాబాద్, ఆగస్టు31, ప్రభాతవార్త*

జిల్లాలోని పోలింగ్ కేంద్రాలలో ఓటర్‌లిస్టు ప్రదర్శించడం జరుగుతుందని ఓటర్లు తమ ఓటుహక్కును తప్పనిసరిగా పరిశీలించుకోవాలని జిల్లా కలెక్టర్ శశాంక కోరారు. గురువారం ఐడిఓసిలోని కలెక్టరేట్ సమావేశమందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతి పోలింగ్ కేంద్రాల్లో 20మంది వరకు 18సంవత్సరాల యువ ఓటర్లు తప్పనిసరిగా ఉంటారని సెప్టెంబర్ 2,3వ తేదీలలో నిర్వహిస్తున్న ప్రత్యేక క్యాంపులను విస్తృతంగా ప్రచారం చేసి నమోదు చేయాలన్నారు. ఓటువేయలేని పరిస్థితిలో ఉన్న దివ్యాంగులను గుర్తించి మార్కింగన చేపట్టాలన్నారు. స్వీప్ కార్యక్రమాలను బ్యానర్లు ముద్రించి విస్తృతంగా ప్రచారం చేపట్టాలన్నారు. అధికారులు ప్రతిరోజు ఒక కళాశాలలో కార్యక్రమం చేపట్టి ఓటుహక్కు విశిష్టతను తెలియజేస్తూ 18సంవత్సరాల నిండిన యువత ఓటుహక్కు వినియోగించుకునేలా నమోదు చేయాలన్నారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై గ్రామాల్లో విస్తృ ప్రచారం చేయాలని ఓటుహక్కు తీరును తెలుసుకునేందుకు వివిప్యాట్‌ల ద్వారా ఓటు వేయించాలని డిపిఒకు సూచించారు. ప్రత్యేక ఓటరు నమోదుకు ఏర్పాటు చేసిన క్యాంపులలో వసతులు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్, డిఆర్‌డిఏ పిడి సన్యాసయ్య, జిల్లా పంచాయతీ అధికారి నర్మద, ఆర్‌డిఓ నర్సింహ



రావు, తహాశీల్దార్, ఎంపిడివోలు పాల్గొన్నారు.

## వేణుగోపాలస్వామి ఆలయంలో సుదర్శనహోమం

*మహబూబాబాద్ కల్చరల్, ఆగస్టు31, ప్రభాతవార్త*

జిల్లాకేంద్రంలోని వేణుగోపాలస్వామి దేవాలయంలో గురువారం కార్తీక పౌర్ణమి సందర్భంగా సుదర్శనహోమం నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబాయ్ లక్ష్మినారాయణచార్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సుదర్శనహోమంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. సుదర్శనహోమం ప్రతి పౌర్ణమికి దేవాలయంలో నిర్వహించడం జరుగుతుందని హోమంలో పాల్గొనాలనే ఆసక్తి కలిగిన భక్తులు ఆలయంలో సంప్రదించాలని తెలిపారు.

**మహబూబాబాద్ వార్త**

మహబూబాబాద్, తొర్రూరు

## జీవో 59ప్రకారం స్థల క్రమబద్ధీకరణ చేసుకోవాలి



*మహబూబాబాద్, ఆగస్టు31, ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం జివో 59ప్రకారం 125గజాలకు పైగా స్థలం ఉన్నవారు క్రమబద్ధీకరణ తప్పక చేసుకోవాలని నిర్లక్ష్యం వహిస్తే తగు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు. గురువారం ఐడిఓసిలోని కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం 125గజాలకు పైగా ఉన్న వారు ఇంటికి, ఖాళీ స్థలానికి వేరువేరుగా ధరలు నిర్ణయించినట్లు తెలిపారు. 125గజాలకు పైగా ఉన్న స్థలాలకు రుసుం చెల్లించే విధంగా ఆ ప్రాంతంలో ఉన్న ధరలను పరిగణలోకి తీసుకోవడం జరిగిందన్నారు. అదేవిధంగా నిర్ణయించిన ధరలను మాత్రమే మూడు విడుతల్లో చెల్లించేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించినందున సదవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. అందుకు మున్సిపల్ కౌన్సిలర్‌లు ప్రజలకు అవగాహన కల్పించి చెల్లింపులకు కృషిచేయాలన్నారు. ఈ సమావేశంలో ఆర్డివో అలివేలు, మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, కమీషనర్ ప్రసన్నరాణి, తహాశీల్దారు ఇమ్మానియెల్, కౌన్సిలర్ మార్నేని వెంకన్న, డిస్ట్రిక్ట్ మేనేజర్ ప్రశాంత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చెట్లు లేనిదే మానవ మనుగడ లేదు



*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, ఆగస్టు31, ప్రభాతవార్త*

చెట్లు లేనిదే మానవ మనుగడ సాగదని హరితమిత్ర అవార్డు గ్రహీత, వనప్రేమికుడు దైద వెంకన్న అన్నారు. గురువారం రాఖీ పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రజాహృదయం స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో స్థానిక కౌన్సిలర్ మార్నేని వెంకన్న ఇంటి ఆవరణలో చెట్లకు పసుపు,కుంకుమ పెట్టి రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా మార్నేని వెంకన్నతో కలసి మాట్లాడుతూ.. గత ఐదు సంవత్సరాలుగా చెట్లకు రాఖీలు కడుతూ వాటి మధ్యలో పండగును జరుపుకుంటున్నామన్నారు. తద్వారా చెట్లవల్ల ఉపయోగాలపై ప్రజల్లో చైతన్యం కల్పిస్తూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించేలా కృషిచేస్తున్నామన్నారు. నేడు మనం వాటిని రక్షిస్తే అవి వృక్షాలుగా ఎదిగి మనను రక్షిస్తాయని అన్నారు. చెట్లు అనేక జీవరాసులకు, మానవులకు ప్రాణవాయువు అందిస్తాయన్నారు.

నేడు మనం విరివిగా చెట్లు నాటడం వల్ల భవిష్యత్ తరాల వారికి కాలుష్యం లేని ప్రకృతిని అందించినవారం అవుతామన్నారు. ఈ కార్యక్రమంలో మార్నేని కిరణ్, కళావతి, కుమార్, చిట్టి, ముత్యాలమ్మతండా వాసులు, వడ్డెరకాలనీ వాసులు ాల్గొన్నారు.

## ఘనంగా రాఖీ వేడుకలు

*మహబూబాబాద్ రూరల్, ఆగస్టు31, ప్రభాతవార్త*



మండలంలోని అన్ని గ్రామాల్లో ఆనందోత్సవాల నడుమ ఘనంగా రాఖి వేడుకలు జరుపుకున్నారు. ప్రతి ఇంట రాఖి కట్టేందుకు ఆడబిడ్డలు వస్తుండడంతో గ్రామాల్లో పండుగవాతావరణం సంతరించుకుంది. మహిళ పుట్టింట్లో ఉన్నప్పుడు సిరిసంపదలతో వెల్లివిరిసేదని ఇప్పుడు మళ్లీ వారు రాఖితో ఇంటికి రావడంతో సిరిసంపదలతో కూడిన మహాలక్ష్మి ఇంటికి వచ్చినట్లు ఉందని వారు ఆనందో డోలికల్లో మునిగి తెలారు. అన్నదమ్ములకు రాఖిలు కట్టిన తమ అక్కాచెల్లెలకు తమకు తోచిన విధంగా కానుకలు అందజేశారు.

-----

# రేవంత్‌రెడ్డికి రాఖి కడుతున్న ఝాన్సీరెడ్డి



*తొర్రూరు రూరల్, ఆగస్టు 31, ప్రభాతవార్త*

పాలకుర్తి నియోజకవర్గంలో రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తానని నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు. గురువారం రాఖీ పౌర్ణమి సందర్భంగా హైద్రాబాద్‌లో టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డికి రాఖి కట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రాగానే మహిళ అభ్యున్నతికై కాంగ్రెస్‌పార్టీ నిరంతరం పాటుపడుతుందన్నారు. అనంతరం అనంతరం భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి రాఖి కట్టి వారి ఆశీస్సులు తీసుకున్నారు.

## తొర్రూరు వార్త

## ఘనంగా యజ్ఞోపవీత ధారణ

*తొర్రూరు,ఆగస్టు 31,ప్రభాతవార్త*

డివిజన్ కేంద్రంలోని పాటుమీది ఆలయంలో నూతన యజ్ఞోపవీత ధారణ కార్యక్రమాన్ని బ్రాహ్మణ సంఘం,శ్రీ భక్త మార్కండేయ మందిర కమిటీ ఆధ్వర్యంలో పద్మశాలి కులస్థులు గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జంధ్యాన్ని హిందూ సాంప్రదాయంలో బ్రాహ్మణులు ధరిస్తారు.కానీ సా ంప్రదాయమును భట్టి ఎవరైనా ధరించవచ్చని పురాణాలు చెపుతున్నాయన్నారు. యజ్ఞ్యోపవీతంలో ఉండే మూడు పోచలు శక్తినిచ్చే పార్వతి,ధనానిచ్చే లక్ష్మి చదువునిచ్చే సరస్వతికి ప్రతికలని తెలిపారు.అట్టి యజ్ఞ్యోపవీతం శరీరంపై కలిగి ఉన్న వారు సంధ్యావందనమును చేయుటవల్ల బ్రహ్మజ్ఞానమును పొందవచ్చునని తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్రాహ్మణులు కొల్లావజ్జల రమేష్‌శర్మ, పద్మశాలీలు,చిట్యాల శంకర్, కూరపాటి సోమయ్య, రమేష్, బుధారపు శ్రీనివాస్, రాజు, వెంకన్న, సోమదాస్, జంజిరాల నాగరాజు, వెంకట్, రవింద్రకుమార్,కస్తూరి పూలేందర్,ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

*అశ్వాపురం,ఆగస్టు31,ప్రభాతవార్త.*

రక్షాబంధన్ వేడుకలు గురువారం కుల మతాలకతీతంగా మండల ప్రజలు ఘనంగా నిర్వహించారు.దూరప్రాంతాలలోవున్న అన్నాదమ్ముళ్ళకు రాఖీలు కట్టేందుకు అక్కాచెల్లెళ్ళు వేకువజామునుండే బయలుదేరి వెళ్ళారు.ఎంపీపీ ముత్తినేని సుజాత ఖమ్మంలోని పొంగులేటి క్యాంపు కార్యాలయానివెళ్ళి శీనన్నకు,డిసిసిబి డైరెక్టర్ తుళ్ళూరి బ్రహ్మయ్యకు రాఖీలుకట్టి ఆశీర్వాదం పొందారు.మహిళా ప్రజాప్రతినిధులు మణుగూరులోని ఎమ్మెల్యే రేగా క్యాంపు కార్యాలయానికివెళ్ళి ఆయనకు రాఖీలు కట్టి ఆశీర్వాదాలు పొందారు.ఈ సందర్భంగా మహిళలు ఆలయాలలో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. నెల్లిపాక ప్రాధమిక వ్యవసాయ సహకారసంఘం అధ్యక్షులు తుక్కాని మధుసూదన్‌రెడ్డి,శీనన్న సైన్యం మండల కన్వీనర్ ముత్తినేని శ్రీనివాసరావు,వేములపల్లి రమేష్,మొర్వినేని చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మల చెరువుకు లష్కర్లు నియామకం

*అశ్వాపురం,ఆగస్టు31,ప్రభాతవార్త.*

మండలంలో అతిపెద్ద సాగునీటివనరైన కాకతీయుల కాలంనాటి తుమ్మలచెరువుకు రాష్ట్రప్రభుత్వం ఇద్దరు లష్కర్లను నియమించింది. ఇటీవల జరిగిన వీఆర్‌ఏల సర్దుబాటులో భాగంగా పినపాకకు చెందిన వీఆర్‌ఏలు బోడ వెంకటేశ్వర్లు,ప ంటగాని సర్వేశ్వరరావును నియమించింది. లష్కర్ల సేవలను వినియోగించుకోవాలని మొండికుంట సర్పంచ్ మర్రి మల్లారెడ్డి ఆయకట్టు రైతులకు తెలిపారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

*కరకగూడెం,ప్రభాతవార్త:*

మండల పరిధిలోని చొప్పాల గ్రామానికి చెందిన తోలెం మల్లమ్మ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందింది.మల్లమ్మ దశదిన ఖర్మలకు ఆర్ధిక స్థోమత లేక పోకపోవడంతో విషయం తెలుసుకున్న గ్రామస్తులు.10 వేల రూపాయలు.అదే గ్రామానికి చెందిన ఉద్యోగస్తులు 10 వేల రూపాయలు మొత్తం 20 వేల రూపాయలు ఆర్థిక సాయం గురువారం మృతురాలి కుటుంబానికి అందజేశారు.ఈ కార్యక్రమంలో తోలెం నర్సయ్య,జివ్వాజి సమ్మయ్య.ఎట్టి నర్సయ్య.తోలెం వీరాస్వామి వెంకన్న, సమ్మయ్య, ముత్తయ్య,రాంబాబు,రమోష్ తధిరలు పాల్గోన్నారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 31 :*



మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు చేతుల మీదుగా సీఎం సహాయనిధి నుంచి మంజూరైన లబ్దిదారులు కె.సావిత్రి రూ.34,500, ఎన్.నాగేద్రబాబు రూ.30,000, కీర్తి రూ.5,000 ల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్‌పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వవిప్ రేగాను కలిసిన ఆర్అండ్‌బీ ఈఈ వెంకటేశ్వరరావు

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 31 :*



ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావును మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం ఆర్అండ్‌బీ ఈఈ వి.వెంకటేశ్వరరావు కలిశారు. ఇటీవల భద్రాచలం డివిజన్ ఈఈగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన వెంకటేశ్వరరావు మర్యాదపూర్వకంగా ప్రభుత్వవిప్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈఈ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ప్రచార కరపత్రాల ఆవిష్కరణ

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 31 :*

మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆధ్వర్యంలో పినపాక నియోజకవర్గ ప్రజలారా ఆలోచించండి మళ్లీ మీ రేగాను ఆశీర్వదించండి అని ప్రత్యేకంగా రూపొందించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు, అశ్వాపురం, పినపాక, బూర్గంపాడు, గుండాల మండలాల పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ కార్యకర్తలను ఆదుకుంటాం

*పెద్దవంగర, ఆగస్టు31, ప్రభాతవార్త*



కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలకు ఏ ఆపద వచ్చిన ఆదుకుంటామని కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షుడు ముద్దసాని సురేష్ అన్నారు. మండలంలోని ఉప్పరగూడెంలో ఇటీవల మరణించిన జిలుకర పుల్లయ్య, బయన సమ్మక్కల కుటుంబాలకు నియోజకవర్గ నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్‌రెడ్డి ఆదేశాల మేరకు గ్రామపార్టీ అధ్యక్షుడు దుంపల ఉప్పలయ్య ఆధ్వర్యంలో ఆర్థికసాయం చేశారు. కాంగ్రెస్‌పార్టీ వారి కుటుంబానికి ఎల్లప్పుడు అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో దుంపల శ్యామ్, గద్దల వెంకన్న, ముసుకు శోభన్, శ్రీరామ్‌సాంబయ్య, రామానుజం, వేముల ప్రభాకర్, వేముల యాకన్న, అశోక్, శెషిరెడ్డి, దుంపల అశోక్, మణి, విక్కి, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## నిందితునికి 20 ఏండ్లు జైలు శిక్ష

*నెల్లికుదురు, ఆగష్టు 31, ప్రభాతవార్త*

మండలంలోని జామతండలో గత సంవత్సరం మైనర్ బాలికను ఆత్యాచారం చేసినందుకుగాను నిందితుడు గుగులోతు లచ్చిరాంకు న్యాయస్థానంలో 20 ఏండ్లు జైలు శిక్ష పడినట్లు స్థానిక ఎస్సై క్రాంతి కిరణ్ తెలిపారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్లో విలేకరులతో మాట్లాడుతూ....కేసును నడిపించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె పద్మాకర్‌రెడ్డి,కోర్టు సిడిఓ ఎం నరేందర్, ఎన్ శ్రీనివాసరావు, ఇన్వెస్టిగేషన్ అధికారులు ఎ రఘు డిఎస్పీ తొర్రూరు, నెల్లికుదురు ఎస్సై క్రాంతి కిరణ్,సిఐ సత్యనారాయణ,తొర్రూరు డిఎస్పీ వెంకటేశ్వరబాబులను జిల్లా ఎస్పీ చంద్రమోహన్ అభినందించినట్లు తెలిపారు.

## మునిగలవీడులో వృక్షాబంధన్ : సర్పంచ్ నవీన్‌రావు

*నెల్లికుదురు, ఆగష్టు 31, ప్రభాతవార్త*

మండలంలోని మునిగలవీడు గ్రామంలో గత నాలుగు సంవత్సరాలుగా రక్షబంధన్‌తోపాటు వృక్షాబంధన్ ప్రత్యేక కార్యక్రమంతో మొక్కలకు రాఖీలు కడుతూ వృక్షాబంధన్‌ను నిర్వహిస్తున్నట్లు స్థానిక సర్పంచ్ నల్లాని నవీన్‌రావు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రక్షబంధన్‌తో అన్నచెల్లెల్ల,అక్కాతమ్ముల్ల బంధం ముడిపడి ఉందని, సృష్టిలోని ప్రతి ప్రాణికి జీవవాయువు (ఆక్సిజన్) అందించే మొక్కలు అంతే ముఖ్యమని భావించిన తాము గత కొన్ని సంవత్సరాలుగా మొక్కలు నాటడంతోపాటు సంరక్షించుకోవడం వంటి కార్యక్రమాలపై దృష్టి పెడుతూనే, రక్షాబంధన్ రోజు,మొక్కలకు ప్రాముఖ్యత ఇస్తు వృక్షాబంధన్ నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు భూక్య సూర్యప్రకాష్, వార్డు సభ్యులు బొల్లికొండ శ్రీలతయాకన్న, బైస రమేష్, కోఆప్షన్ సభ్యులు బైస ఎల్లయ్య,ముఖేష్, ఎస్ఎంసీ చైర్మెన్ బాలరాజు, సీనియర్ నాయకులు మల్లయ్య,ఎల్లయ్య, వనప్రేమికుడు కొమ్మనబోయిన యాకమల్లు, సీతారాములు, ఉపేందర్,నాగరాజు,యాకన్న తదితరులు పాల్గొన్నారు.



# మోడి చిత్రపటానికి పాలాభిషేకం

**గోవిందరావుపేట ప్రభాతవార్త:**

దేశవ్యాప్తంగా రక్షాబంధన్ పండుగ పురస్కరించుకొని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వంట గ్యాస్ ధరను రూ.200 తగ్గిచటం పట్ల వర్షం వ్యక్తం చేస్తూ గురువారం గోవిందరావుపేట మండల కేంద్రంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మద్దినేని తేజ రాజు ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా తేజరాజు మాట్లాడుతూ, మహిళల యొక్క కష్టాలలో భాగమైన వంట గ్యాస్‌కు రూ.200 ఉజ్వల గ్యాస్ లబ్ధిదారులకు రూ.400 తగ్గించి మహిళలలో సంతోషం చూస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్ రైతులకు ప్రజలకు ఏమాత్రం సంక్షేమ పథకాలు చేపట్టడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ములుగుజిల్లా బిజెపి ఉపాధ్యక్షులు ఏనుగు రవీందర్‌రెడ్డి, కర్ర సాంబశివారెడ్డి, మెరుగు సత్యనారాయణ, అంతిరెడ్డి సత్యనారాయణరెడ్డి, మూల కుమార్, రాజ్ భార్గవ్, వలపదాసు విశంకర్, చందజ్యోతి, అంతిరెడ్డి రామాదేవి, దావుల స్వప్న, రాజారపు రామచంద్రు, లలిత, ఈక జగ్గారావు, బద్దం జనార్ధన్, బర్ల సంజీవరెడ్డి, మద్దినేని శ్రీనివాస్, కవిటం కిరణ రాజ్‌కుమార్, మురళి కిషోర్, బద్దం మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.






## వేతనాల పెంపు పట్ల కళాకారుల హర్షం

**గూడూరు, ఆగస్టు 31, ప్రభాతవార్త**



తెలంగాణ సాంస్కృతిక సారథి పరిధిలో పని చేస్తున న్న కళాకారులకు వేతనాల పెంపు పట్ల ఆ సంస్థ ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శి మేర్గు రవీందర్‌గౌడ్ హర్షం వ్యక్తం చేసారు. తెలంగాణ ఉద్యమంలో ప్రజలను చైతన్య పరుస్తూ తమ ఆట పాట ద్వారా ఉత్తేజ పరచిన కళాకారులను గుర్తించిన సిఎం కెసిఆర్ రాష్ట్ర వా ్యప్తంగా 583 మంది కళకారులను ప్రభుత్వ ఉద్యోగులుగా నియమించడమే కాకుండా ఎప్పటికప్పుడు వేతనాలు పెంచడం తమకు ఆనందంగా ఉందన్నారు. వేతనాల పెంపుకు చర్యలు తీసుకున్న సిఎంకు కళాకారులు రుణపడి ఉంటారన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా స్వరాష్ట్రంలో కళాకారులకు భరోసానిచ్చే విధంగా ప్రభుత్వ పరంగా వారిని ఆదుకుంటున్న ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. కళాకారుల వేతనాల పెంపుకు కృషి చేసిన మంత్రి శ్రీనివాస్‌గౌడ్, సాంస్కృతిక సారథి చైర్మన్ రసమయి బాలకిషన్, మామిడి హరికృష్ణలకు రవీందర్‌గౌడ్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు బొడ్రాయి పండుగ నిర్వచనం

**కోదాడ రూరల్, ఆగస్టు 31 ప్రభాతవార్త**



బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ఆలయాలకు పూర్వ వైభవం వచ్చిందని, రాష్ట్రంలో అన్ని మతాలకు సమ ప్రాధాన్యం ఇస్తూ వారి వారి మత ఆచారాలకు అనుగుణంగా ప్రభుత్వమే పండుగలను నిర్వహించిన ఘనత దేశంలో కెసిఆర్ ప్రభుత్వానిది మాత్రమేనని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. గురువారం పట్టణ పరిధిలోని శ్రీరంగాపురంలో కన్నుల పండుగగా సాగుతున్న బొడ్రాయి, సీతారామలక్ష్మణ ఆంజనేయస్వామి వార్ల, అంకమ్మ, ముత్యాలమ్మ తల్లి, పోతురాజు విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో ఆయన పాల్గొని దేవతామూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు అధ్యక్షులు సుంకర అజయ్‌కుమార్, ఎంపిపి కవితారెడ్డి, కౌన్సిలర్ కందుల చంద్రశేఖర్, నాయకులు వంటిపులి శ్రీనివాస్, ఖదీర్, రహీం, నిజాం, నరేష్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీలో ఘనంగా రాఖీపౌర్ణమి

**గంగారం, ఆగస్టు 31, ప్రభాతవార్త**

ఏజెన్సీలోని గంగారం మండలంలో గురువారం రాఖీ పౌర్ణమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల ప్రమానురాగాలకు, ఆత్మీయతలకు చిహ్నంగా జరుపుకునే రాఖీ పండుగ మండలంలో సందడి చేసింది. తెలతెలవారుతుండగానే తమతమ పుట్టినిళ్లకు చేరుకున్న ఆడ పడచులు తమ అన్నలకు, తమ్ముళ్లకు రాఖీలు కట్టి మిఠాయిలు తినిపించారు. కష్టసుఖాల్లో తోబుట్టువలుకు ఎప్పుడు రక్షణగా ఉండాలని కోరుకున్నారు. అన్నల నుండి ఆశీర్వాదాలు తీసుకొని తమ్ముళ్లను ఆశీర్వదించారు. రాఖీలు కట్టేందుకు దూర ప్రాంతాల నుండి వచ్చిన ఆడపడుచులకు సోదరులు కానుకలు సమర్పించి ఆనందంగా సాగనంపారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, రాజకీయ ప్రముఖులు మండల ప్రజలకు రాఖీపౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు

**నడిగూడెం, ఆగస్టు 31 ప్రభాతవార్త**



మండల కేంద్రమైన నడిగూడెం చుట్టుపక్కల గ్రామాల్లో గురువారం రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా ఆనందోత్సాహాల నడుమ జరుపుకున్నారు. సుదూర ప్రాంతాల్లో ఉంటున్న అక్కా చెల్లెళ్లు తమ సోదరుల ఇళ్లకు చేరుకుని రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సీ ్వట్లు పంపిణీ చేశారు. అన్నా చెల్లెళ్లు, అక్కా తమ్ముళ్ల సోదరభావానికి నిదర్శనంగా ప్రతీకగా ఈ వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా అక్కా చెల్లెళ్లు తమ సోద రులను ఆశీర్వదించారు. సుఖసంతోషాలతో ఉండాలని ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో ఉండాలని దీవించారు. బృందావనపురం, వేణుగోపాలపురం, రామాపురం, రత్నవరం, చాకిరాల, శ్రీరంగాపురం, తెల్లబెల్లి తదితర గ్రామా ల్లో వేడుకలు ఘనంగా జరిగాయి. కొత ్త దుస్తులను ధరించి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేశ ప్రజల సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక రక్షాబంధన్ అన్నారు. పలువురు ప్రజాప్రతినిధులు ప్రజలకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.

## మహాధర్నాను విజయవంతం చేయాలి

**నడిగూడెం, ఆగస్టు 31 ప్రభాతవార్త**

పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని సెప్టెంబర్ 1న హైద్రాబాద్‌లో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యుఎస్‌పిసి) ఆధ ్వర్య ంలో నిర్వహించే మహాధర్నాను విజయవంతం చేయా లని సంఘ నాయకులు కోరారు. వివిధ ఉపాధ్యాయ సంఘాలు ఈ పోరాట కమిటీలో చేరి సమస్యల పరిష్కారానికి ఉద్యమిస్తున్నాయి. పిఆర్‌సి కమిటీ వేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, 317 జీవో భాదితు లకు న్యాయం చేయాలని, సీపీఎస్ రద్దు చేయాలని, పండిట్, పిఇటిలకు పదోన్నతులు కల్పించాలని, జూలై 1 నుండి ఐఆర్ మంజూరు చేయాలని తదితర సమస్యల పరిష్కారానికై జరపతలపెట్టిన మహాధర్నాకు ఉపాధ్యా యులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పోరాట సమితి నాయకులు తెలిపారు.

## ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు

**మునగాల, ఆగస్టు 31 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన మునగాల చుట్టుపక్కల గ్రామాల్లో గురువారం రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా ఆనందోత్సాహాల నడుమ జరుపుకున్నారు. సుదూర ప్రాంతాల్లో ఉంటున్న అక్కా చెల్లెళ్లు తమ సోదరుల ఇళ్లకు చేరుకుని రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సీ ్వట్లు పంపిణీ చేశారు. అన్నా చెల్లెళ్లు, అక్కా తమ్ముళ్ల సోదరభావానికి నిదర్శనంగా ప్రతీకగా ఈ వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా అక్కా చెల్లెళ్లు తమ సోదరులను ఆశీర్వదించారు. సుఖసంతోషాలతో ఉండాలని ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యా లతో ఉండాలని దీవించారు. కొత ్త దుస్తులను ధరించి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేశ ప్రజల సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక రక్షాబంధన్ అన్నారు. పలువురు ప్రజాప్రతినిధులు, ప్రజలకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.

## ఒకే వేదికపై తల్లీ కూతుళ్లకు సన్మానం

**మునగాల, ఆగస్టు 31 ప్రభాతవార్త**



ఒకే వేదికపై తల్లీ కూతుళ్లకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించిన సంఘటనతో ఆ తల్లీ కూతుళ్ల ఆనందానికి అవధులు లేకుండా పోయిన సంఘటన మ ంగళవారం జిల్లా కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని కలకోవ ఉన్నత పాఠశాలలో పిఇటిగా విధులు నిర్వహిస్తున్న జిల్లా కేంద్రానికి చెందిన చిత్తలూరి సునీత, తన కుమార్తె చిత్తలూరి ప్రశంసరాజు జాతీయ అథ్లెట్‌గా రాణిస్తూ హైద్రాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో ద్రోణాచార్య అవార్డు గ్రహీత నాగపురి రమేష్ ఇండియా కోచ్ దగ్గర శిక్షణ తీసుకుంటూ నూతనకల్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతుంది. తల్లి జాతీయ కబడ్డి ప్లేయర్, కూతురు జాతీయ స్థాయి అథ్లెట్ కావడంతో జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా తల్లీ కూతుళ్లను రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావులు ఘనంగా సన్మానించారు.

## ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు

**అనంతగిరి, ఆగస్టు 31 ప్రభాతవార్త**

మండలంలోని అన్ని గ్రామాల్లో గురువారం రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా ఆనందోత్సాహాల నడుమ జరుపుకున్నారు. సుదూర ప్రాంతాల్లో ఉంటున్న అక్కా చెల్లెళ్లు తమ సోదరుల ఇళ్లకు చేరుకుని రాఖీలు కట్టి శుభా కాంక్షలు తెలుపుకున్నారు. సీ ్వట్లు పంపిణీ చేశారు. అన్నా చెల్లెళ్లు, అక్కా తమ్ముళ్ల సోదరభావానికి నిదర్శనంగా ప్రతీకగా ఈ వేడుకలను జరుపు కున్నారు. ఈ సందర్భంగా అక్కా చెల్లెళ్లు తమ సోదరులను ఆశీర్వ దించారు. సుఖసంతోషాలతో ఉండాలని ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో ఉండాలని దీవించారు. కొత ్త దుస్తులను ధరించి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేశ ప్రజల సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక రక్షాబంధన్ అన్నారు. పలువురు ప్రజాప్రతినిధులు, ప్రజలకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.

## నేడు పెన్షన్ విద్రోహ దినం

**కోదాడ రూరల్, ఆగస్టు 31 ప్రభాతవార్త**

సెప్టెంబర్ 1ను పెన్షన్ విద్రోహ దినంగా పాటిస్తూ జిల్లాలోని అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు మదా ్యహ్న భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేయాలని జిల్లా ఎస్టీయు అధ్యక్షుడు బంధం వెంకటేశ్వర్లు తెలియజేశారు. జాక్టో పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని పాఠశాలల్లో మద్యాహ్న భోజన సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేయాలని అన్ని జిల్లా కేంద్రాల్లో కలెక్టర్లకు మెమొరాండాలు ఇవ్వాలని కోరారు. పెన్షన్ పొందడం అనేది ప్రతి ఉద్యోగి హక్కు అని, పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో వెంటనే సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, ఇప్పటికే దేశంలోని అనేక రాష్ట్రాల్లో పాత పెన్షన్ విధానం అమలు చేస్తున్నారని అన్నారు.

# ఐటిఐ కళాశాలలో మెరుగైన విద్యాబోధన అందించాలి

## పిల్లలు అధిక సంఖ్యలో చేరేందుకు విస్తృత ప్రచారం చేపట్టాలి

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

## ఆర్‌డిఓ కార్యాలయ ఏర్పాటుకు ఆర్‌అండ్‌బి గెస్ట్‌హౌస్‌ను సిద్ధం చేయాలి

## తహశీల్దార్ నాగరాజును ఆదేశించిన జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

ప్రభాతవార్త ప్రతినిధి – జయశంకర్ భూపాలపల్లి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలకేంద్రంలోని ప్రభుత్వ ఐటిఐ కళశాలలో మెరుగైన విద్యా బోధనను అందించాలని, పిల్లలు అధిక సంఖ్యలో చేరేందుకు విస్తృత ప్రచారం చేపట్టాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ కాటారం మండలకేంద్రంలో పర్యటించారు. కార్యక్రమంలో ముందుగా ఆర్‌అండ్‌బి గెస్ట్ హౌస్‌ను సందర్శించి కాటారంతో సహ నాలుగు మండలాలు కొత్త రెవెన్యూ డివిజన్‌గా ఏర్పడుతున్నందుకు ప్రజలకు సేవలందించడానికి కాటారంలోని ఆర్‌అండ్‌బి గెస్ట్‌హౌస్‌ను వినియోగించడానికి సిద్ధం చేయాలని స్థానిక తహశీల్దార్ ఏ.నాగరాజును ఆదేశించారు. అనంతరం ఐటిఐ కళశాలను సందర్శించి విద్యార్థుల మౌళిక సౌకర్యాల కోసం మంజూరు చేసిన నిధులను తసంవరమే వినియోగించి కళశాలలో మరుగుదొడ్లు, త్రాగునీరు, ఇతరత్రా పనులను త్వరితగతిన పూర్తి చేయాలని పంచాయతీరాజ్ అధికారులను ఆదేశించారు. కళశ్శాలలో చదువుతున్న విద్యార్థుల సంఖ్య పెరిగేలా చుట్టు ప్రక్క మండలాల్లో విస్తృత ప్రచారం చేపట్టి విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో హాజరయ్యేలా కృషి చేయాలని కళాశాల ప్రిన్సిపాల్ భిక్షపతిని ఆదేశించారు. అదేవిధంగా కాటారం తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి కాటారంలోని 501సర్వే నెంబర్‌లో సర్వే నిర్వహించి అర్హులైన వారికి ఎలాగైతే పట్టాలు పంపిణీ చేశామో సుందర్‌రాజ్‌పేటలో గల 91సర్వే నెంబర్ భూమిని మోఖ సర్వే చేసి గ్రామసభ నిర్వహించి అర్హులైన వారికి పట్టాల పంపిణీ కార్యక్రమం చేపట్టాలని తహశీల్దార్ నాగరాజును ఆదేశించారు. ఈకార్యక్రమంలో కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్య, ఎంపిటీసీలు తోట జనార్ధన్, జాడీ మహేశ్వరి, తహశీల్దార్ నాగరాజు, ఆర్‌అండ్‌బి డిఈ సాయిలు, ఏఈ అశోక్ కుమార్, ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ భిక్షపతి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# రైతులు సమగ్ర వ్యవసాయ విధానాలు పాటించాలి

## జిల్లా వ్యవసాయాధికారి విజయ భాస్కర్

గణపురం, ఆగష్టు 31, ప్రభాతవార్త

రైతులు సమగ్ర వ్యవసాయ విధానాన్ని పాటించి అధిక విధులు పొందాలని జిల్లా వ్యవసాయాధికారి విజయ భాస్కర్ అన్నారు. వ్యవసాయ శాఖ, ఉద్యాన శాఖ, సేవా స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రైతుల పంట పొలాలను గురువారం సందర్శించారు. ఈసందర్భంగా జిల్లా వ్యవసాయాధికారి విజయ భాస్కర్ రైతులకు పత్తిపంటలో ప్రస్తుత పరిస్థితుల్లో తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలు, వరిలో సమగ్ర యాజమాన్య పద్ధతులను వివరించారు. జిల్లా ఉద్యాన అధికారి సంజీవరావు మిరప నారు మళ్లలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ప్రాజెక్టు మేనేజర్ గొల్లపెల్లి రత్నాకర్ భారతీయ వరి పరిశోధన స్థానం రాజేంద్రనగర్ హైదరాబాద్ ఆధ్వర్యంలో రూపొందించిన మినీ భూసార పరీక్ష కిట్ ద్వారా పరశురాంపల్లి గ్రామంలో భూసార పరీక్ష ఆవశ్యకతపై రైతులకు శిక్షన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..నేతలలో ఉండాల్సిన పోషకాలు సమపాళ్లలో ఉన్నప్పుడు పంటల సాగులో పెట్టె పెట్టుబడులు తగ్గి మంచి దిగుబడులు పొందే అవకాశం ఉందన్నారు. రైతులు విధిగా తమ నేల పరీక్షలు జరిపి పోషక లోపాలు సరిచేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈకిట్‌తో రైతు స్థాయిలో ప్రధాన పోషకాలు నత్రజని, పోటాష్, భాస్వరం, ఉదజని స్థాయి, పరీక్ష చేసే విధానంపై శిక్షణ ఇచ్చారు. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఐలయ్య, విస్తరణ అధికారి ప్రణయ్ రైతులు కట్కూరి తిరుపతి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, సాగర్ రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.



# దుర్గంధానికి చిరునామ నల్లబెల్లి రోడ్డు డివైడర్లు

## దుర్వాసనతో ఇబ్బంది పడుతున్న స్థానికులు.. దోమలకు నిలయంగా మారిన వైనం





నల్లబెల్లి, ఆగస్టు 31, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పట్టణాలు, మండల కేంద్రాలతో పాటు అన్ని గ్రామాలలో రవాణా సౌకర్యాన్ని మెరుగుపరిచేందుకు వేల కోట్ల రూపాయలు వెచ్చించి ప్రణాళిక బద్దంగా రోడ్ల నిర్మాణం చేపడితే కొంత మంది నిర్లక్ష్యంతో మండల కేంద్రాలలోని ఏర్పాటు చేసిన డివైడర్లలో మొక్కలు నాటేందుకు మట్టిని నింపక పోవడంతో అందులో వర్షను నీరు, మురుగు నీరు చేరి దోమలకు నిలయంగా మారి దుర్వాసన ఏర్పడడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్న సంఘటన నల్లబెల్లి మండల కేంద్రంలో చోటుచేసుకుంది. గతంలో నర్సంపేట నియోజకవర్గంలోని ఎక్కడ లేని విధంగా రవాణా సౌకర్యం కోసం నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ప్రభుత్వం నుండి కోట్ల రూపాయల నిధులను విడుదల చేయించి తన కృషితో విశాలమైన రహదారులతో పాటు గ్రామాలలోని ప్రధాన రహదారులు అంతర్గత రోడ్ల నిర్మాణం చేపట్టిన సంగతి విధీతమే ఈ నేపథ్యంలో సంబంధిత శాఖ నిర్లక్ష్యంతో నల్లబెల్లి మండల కేంద్రంలోని ప్రధాన రహదారి మధ్య నిర్మించిన డివైడర్లలో మట్టిని నింపక పోవడంతో అందులో వర్షపు నీరు, మురుగు నీరు చేరి దోమల నిలయంగా మారడంతో పాటు దుర్వాసనకు చిరునామాగా మారాయని గ్రామస్తులు వాపోతున్నారు. మరోపక్క సైడు డ్రైనేజి నిర్మిస్తే ఈ సమస్య నుండి కొంత వరకు బయటపడవచ్చని గ్రామస్తులు పేర్కొన్నారు. ఇటీవల మండల కేంద్రంలో సుమారు 15 మంది డెంగ్యూ, సీజనల్ జ్వరాలతో మంచానికి పట్టి వరంగల్ పట్టణంలోని కార్పొరేట్ వైద్యశాలలో చికిత్స చేయించుకునే పరిస్థితి నెలకొందని గ్రామస్తులు వాపోతున్నారు. ఈ డివైడర్లను చూస్తే సైడు డ్రైనేజి లాగా కనపడటంతో చాలా మంది అవాక్కవుతున్నారు. ఇప్పటికైనా సంబందిత శాఖాధికారులు వెంటనే డివైడర్లలోని మురుగు నీరు తొలగించడంతో పాటు పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి పూర్తిగా డివైడర్లలో మట్టిని నింపి మొక్కలను ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరారు. సీజనల్ వ్యాదులు ప్రభలకుండా సమస్యను వెంటనే పరిష్కరించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# మంత్రి ఎర్రబెల్లికి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్ రమాదేవి



దేవరుప్పుల, ఆగస్టు 31, ప్రభాతవార్త:

రక్షాబంధన్‌ను పురస్కరించుకుని గురువారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును దేవరుప్పుల సర్పంచ్ ఈదునూరి రమాదేవి నరసింహారెడ్డి హైదరాబాద్‌లోని మంత్రుల నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి రాఖీ కట్టి స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలిపి తమ ఆత్మీయతను చాటుకునానన‌రు. ఈ సందర్భంగా మంత్రి దయాకర్‌రావు మాట్లాడుతూ రక్షాబంధన్ మన పవిత్ర సంస్కృతికి ప్రతిబింభమని, ప్రతీ ఒక్కరూ సోదరభావంతో మెలగాలనే సందేశాన్ని తెలియచేయడమే రక్షాబంధన్ ఉద్దేశం అన్నారు. సర్పంచ్ రమాదేవికి మంత్రి దేవెనెలు అందించినట్లు తెలిపారు.

# షీ టేం క్యూఆర్ కోడ్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు

## మీ రక్షణే పోలీసుల బాధ్యత

## మహిళలకు రక్షణ కల్పించేందుకే షీ టీంలు

## మహిళలు మౌనం వీడి ఫిర్యాదు చేయాలి

## జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ గౌస్ ఆలం

ములుగు, ఆగస్టు 31, ప్రభాతవార్త :

ములుగు జిల్లాలో మహిళలకు, బాలికలకు, విద్యార్థినీలకు షీ టీమ్స్ ద్వారా రక్షణ కలించడమే పోలీసుల లక్ష్యమని జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ గౌస్ ఆలం అన్నారు. రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని ములుగు షీం టీమ్ ్స ఆగస్ట్ నెలలో ఇప్పటి వరకు నిర్వహించిన అవగాహన కార్యక్రమాల వివరాలనువెల్లడించారు. ఆయన షీ టీంల ద్వారా మహిళలు, బాలికలు, విద్యార్థినీల రక్షణ కోసం తీసుకునే చర్యలను ఆయన ఒక సుధీర్ఘ ప్రకటనలో వివరించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ముగ్గురు ఈవ్ టీజర్స్‌ను పట్టుకొని కేసు నమోదు చేయడం జరిగిందని, అలాగే వారికై కేసు నమోదు చేసిందని తెలిపారు. ములుగు జిల్లా షీ టీమ్స్ 27 హాట్స్పాట్‌లను 60 సార్లు సందర్శించామని, 10 ప్రభుత ్వ పాఠశాలల్లో స్కూల్ విద్యార్థులకు అవగాహన కల్పించామని, ఇద్దరికి కౌన్సిలింగ్ చేశామని పేర్కొన్నారు. షీ టీమ్స్ ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందిస్తామని అన్నారు. షీ టీమ్స్‌కు ఫిర్యాదు చేయదలుచుకున్నప్పుడు ముందుగానే తమ మొబై ల్ నందు క్యూఆర్ కోడ్ స్కానర్‌ను కలిగి ఉండాలని తమ ఫోన్‌తో పోస్టర్ పై ఉన్న క్యూ ఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా హెచ్‌టిటిపిఎస్://క్యూఆర్,టిఎస్‌పోలీస్.జీఓవి.ఇన్ అనే లింగ్ వస్తుందని, దీనిని క్లిక్ చేయగానే ఫిర్యాదు ఫోరం ఓపెన్ అవుతుందని ఎస్పీ తెలిపారు. అందులోని పేరు, లోకేషన్ తదితర వివరాలను పూరించి సబ్మిట్ చేయగానే జిల్లా పోలీస్ కార్యాలయంలో షీ టీమ్ సాఫ్ట్‌వేర్ విభాగానికి చేరుతుంది. అక్కడ నిరంతరం పర్యవేక్షించే సిబ్బంది ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ లో వచ్చే ఫిర్యాదులను స్వీకరించి ఆలోకేషన్‌కు దగ్గరలో ఉన్న పోలీస్ అధికారులకు ఫార్వర్డ్ చేయడం ద్వారా సంబంధిత అధికారులు లోకేషన్ కు చేరుకొని తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎలాంటి వేధింపులకైన గురయ్యో మహిళలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, బాధిత మహిళల వివరాలు అత్యంత గోప్యంగా ఉంచబడతాయని, అంతే కాకుండా మహిళలు అత్యవసర పరిస్థితుల్లో డయల్-100 కు కాల్ చేసి తక్షణ పోలీస్ సహాయం పొందాలని సూచించారు. ఎవరైనా వేధించినా రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన 100 కు డయల్ చేయాలని తెలిపారు. 18 సంవత్సరాలు నిండకుండానే వివాహం చేస్తున్నట్లుగా తెలిస్తే వెంటనే 1098 కు తెలియజేయాలని మరియు యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ యూనిట్స్ ములుగు జిల్లాలో ప్రారంభించడం జరింగింది. కాగా జిల్లా ఎస్పీ గౌస ఆలం పర్యవేక్ష ణలో ములుగు డీఎస్పీ రవీందర్ ఆధ్వర్యంలో షీ టీవ్స్ బృందాలు పనిచేయడం జరుగుతుందని, షీ టీమ్ సిబ్బంది సిఐ పి. దయాకర్, మౌనిక, కానిస్టేబుల్స్ మధు, అలేఖ్య, చైతన్య, సింధుజలు విధులు నిర్వహించడం జరుగుతుంది.

